




# వార్త మిర్రర్

తెలుగు దినపత్రిక

ఆదివారం,
డిసెంబరు 10, 2023

సంపుటి : 10 సంచిక :14 రంగారెడ్డి ఎడిటర్ బి. శ్రీధర్ యాదవ్ పేజీలు 10 వెల 4/-




# ప్రపంచంలో మోదీనే టాప్

భారత ప్రధాని నరేంద్ర మోదీ హవా ఏమాత్రం తగ్గడం లేదు.

ప్రపంచంలోనే అత్యంత ప్రజాదరణ కలిగిన నాయకుల్లో నరేంద్ర మోదీ టాప్

ప్రపంచంలోనే అగ్ర దేశాలకు చెందిన నాయకులను వెనక్కి నెట్టి మరీ మొదటి స్థానంలో మోదీ

మార్నింగ్ కన్సల్ట్ అనే సర్వే సంస్థ నిర్వహించిన సర్వేలో వెల్లడి

గూగుల్‌లో అత్యధికంగా సెర్చ్ చేసేదీ కూడా అతన్నే.

ఈ విషయంలో అమెరికా అధ్యక్షుడు జో బిడెన్,

బ్రిటన్ ప్రధాని రిషి సునక్ కూడా ఆయన వెనుకే ఉన్నారు

మోడీకి 76 శాతం మద్దతు




## నేను సంతకం చేయలేదు

- కేంద్రమంత్రి క్లారిటీ'
- తాను ఈ విషయంపై అధికారికంగా దర్యాప్తు చేపడతాం
- దర్యాప్తులో అసలు దోషి ఒవరో తెలుస్తుంది
- 'స్టార్ గుర్తు లేని' ప్రశ్నకు కేంద్ర మంత్రి మీనాక్షీ సమాధానం ఇచ్చినట్లు లిఖితపూర్వకమైన పత్రం ఒకటి సోషల్ మీడియాలో సర్క్యులేట్

# కొలువుదీరిన మూడో అసెంబ్లీ



- కొత్తగా ఎమ్మెల్యేల ప్రమాణ స్వీకారం
- ప్రొటెం స్పీకర్‌తో కలిపి మొత్తం 101 మంది ప్రమాణం
- తొలుత సీఎం రేవంత్ రెడ్డి, తర్వాత భట్టి విక్రమార్క, ఆ తర్వాత మంత్రులు ప్రమాణ స్వీకారం
- అనారోగ్యం కారణంగా మాజీ సీఎం కేసీఆర్ సభకు హాజరు కాలేదు.
- కేసీఆర్‌కు సర్జరీ దృష్ట్యా ప్రమాణ స్వీకారానికి కేటీఆర్ సైతం రాలేదు

హైదరాబాద్

తెలంగాణ మూడో అసెంబ్లీ కొలువుదీరింది. శనివారం ఉదయం 11 గంటలకు శాసనసభ సమావే శాలు ప్రారంభమయ్యాయి. ప్రొటెం స్పీకర్ అక్బరుద్దీన్ ఒవైసీ.. ఎమ్మెల్యేల చేత ప్రమాణస్వీకారం చేయించారు. మొదట సీఎం రేవంత్ రెడ్డి, ఆ తర్వాత మంత్రులు భట్టి విక్రమార్క సీతక్క శ్రీధర్ బాబు, జూపల్లి కృష్ణారావు, కొండా సురేఖ, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, పొన్నం ప్రభాకర్, .

### ఆరోగ్యశ్రీ, మహాలక్ష్మి, చేయూత పథకాలు ప్రారంభం

- రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడికైనా మహిళలకు ఉచితంగా ప్రయాణం
- ప్రారంభించిన సీఎం రేవంత్ మంత్రులు, ప్రొటెం స్పీకర్

### మంత్రులకు బాధ్యతలు

- దుద్దిళ్ల శ్రీధర్‌బాబుకు ఐటీ, ఇండస్ట్రీస్, అసెంబ్లీ వ్యవహారాలు శాఖ
- హోంశాఖ సీఎం రేవంత్ వద్దే




# రైతు బంధు ఎప్పుడిస్తారు

- ఆ విషయంపై క్లారిటీ కావాలి
- వ్యవసాయ పెట్టుబడిపై ఇప్పటి వరకు స్పష్టత ఇవ్వలేదు
- క్లారిటీ కావాలంటూ కొత్త ప్రభుత్వాన్ని మాజీ మంత్రి హరీష్‌రావు డిమాండ్
- రైతులు రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం కోసం వేచి చూస్తోంది
- "ఓ వైపు వర్షాలు పడుతున్నాయి.
- బోనస్ ఎప్పుడు ఇస్తారో ప్రభుత్వం చెప్పాలి.

హైదరాబాద్

వ్యవసాయ పెట్టుబడిపై ఇప్పటి వరకు స్పష్టత ఇవ్వలేదని.. క్లారిటీ కావాలంటూ కొత్త ప్రభుత్వాన్ని మాజీ మంత్రి హరీష్‌రావు డిమాండ్ చేశారు. రైతులు రాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం కోసం వేచి చూస్తోందన్నారు. శనివారం అసెంబ్లీ సమావేశాల ముగింపు అనంతరం మీడియా పాయింట్‌లో ఆయన మాట్లాడుతూ.. విమర్శలు చేయడానికి తాము రాలేదన్నారు. "ఓ వైపు వర్షాలు పడుతున్నాయి. బోనస్ ఎప్పుడు ఇస్తారో ప్రభుత్వం చెప్పాలి. రైతు బంధు రూ.15 వేలు ఇస్తామని చెప్పారు. డిసెంబర్ 9న ఇస్తామని చెప్పింది కానీ ఇవ్వటం లేదు. మేం అధికారంలో ఉన్నపుడు నవంబర్ చివరి

# కాంగ్రెస్ మజ్లిస్ ఒక్కటే



- లోపాయకారి ఒప్పందంతోనే మజ్లిస్కు ప్రొటెం స్పీకర్ అవకాశం
- మజ్లిస్ ఎమ్మెల్యే కంటే సీనియర్ ఎమ్మెల్యేలు ఉన్నారు
- శాసనసభ నిబంధనలు ఉల్లంఘించడాన్ని బీజేపీ వ్యతిరేకిస్తున్నది
- దీనిపై గవర్నర్కు ఫిర్యాదు చేస్తం
- పూర్తి స్థాయి స్పీకర్ నియామకం తర్వాతే బీజేపీ ఎమ్మెల్యేలు ప్రమాణ స్వీకారం చేస్తారు
- మీడియాతో కేంద్ర మంత్రి, బీజేపీ స్టేట్ చీఫ్ జి. కిషన్ రెడ్డి

హైదరాబాద్

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన మూడు రోజుల్లోనే కాంగ్రెస్, మజ్లిస్ ఒక్కటేనని విషయం బయటపడిందని కేంద్ర మంత్రి, బీజేపీ స్టేట్ చీఫ్ జి. కిషన్ రెడ్డి స్పష్టం చేశారు. కాంగ్రెస్, మజ్లిస్ మధ్య జరిగిన లోపాయకారి ఒప్పందంతోనే.. సీనియర్ ఎమ్మెల్యేలను కాదని కాంగ్రెస్.. మజ్లిస్ ఎమ్మెల్యేలను ప్రొటెం స్పీకర్ చేయాలని భావిస్తున్న దని చెప్పారు. ఈ మేరకు కిషన్ రెడ్డి బీజేపీ స్టేట్ ఆఫీసులో శనివారం మీడియాతో మాట్లాడారు. "ప్రొటెం స్పీకర్గా సీనియర్ ఎమ్మెల్యేలను నియమించుకునే సాంప్రదాయం ఉన్నది. కానీ.. మజ్లిస్ పార్టీతో చేసుకున్న ఒప్పందం మేరకు మజ్లిస్ ఎమ్మెల్యే ఒవైసిని ప్రొటెం స్పీకర్గా చేయాలని కాంగ్రెస్ పార్టీ భావిస్తున్నది. కాంగ్రెస్ పార్టీకి శాసనసభలో బొటాబొటీగా మెజార్టీ ఉన్నది. తుమ్మినా, దగ్గినా తమ ప్రభుత్వం ఎక్కడ కూలిపోతుందేమోనని మజ్లిస్ మద్దతు కోసం ఆ పార్టీకి ప్రొటెం స్పీకర్ అవకాశం ఇస్తున్నది. ఇతర సీనియర్ ఎమ్మెల్యేలను కాదని, మజ్లిస్ పార్టీకి ప్రొటెం స్పీకర్గా అవకాశం ఇవ్వడాన్ని బీజేపీ

# పంజాబ్‌లోకి పాక్ డ్రోన్..

# బీఆర్ఎస్ఎల్పీ నేతగా కేసీఆర్

## సభకు హాజరు కాని కేటీఆర్

హైదరాబాద్

తెలంగాణ అసెంబ్లీ సమావేశాలు ఈరోజు మొదలయ్యాయి. సభ్యులంతా ప్రొటెం స్పీకర్ సమక్షంలో ప్రమాణ స్వీకారం చేస్తున్నారు. ప్రొటెం స్పీకర్ గా అక్బరుద్దీన్ ఒవైసీ ఉండటంతో.. ఆయన ఆధ్వర్యంలో తాము ప్రమాణ స్వీకారం చేయబోమని బీజేపీ నేతలు సభకు గైర్హాజరయ్యారు. ఇక బీఆర్ఎస్ కి సంబంధించి కేసీఆర్, కేటీఆర్ కూడా తొలిరోజు సభకు గైర్హాజరయ్యారు. అనారోగ్య పరిస్థితుల వల్ల కేసీఆర్ ఈరోజు సభకు రాలేదు. అయితే ఆయన్ను బీఆర్ఎస్ నేతలంతా శాసన సభాపక్ష నేతగా

-మిగతా 3లో



# వాకర్ సాయంతో కేసీఆర్ నడక

హైదరాబాద్

తెలంగాణ మాజీ సీఎం, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ కు తుంటి ఎముక మార్పిడి శస్త్రచికిత్స శుక్రవారం నిర్వహించారు. దాదాపు మూడు గంటలపాటు కేసీఆర్ కు నిర్వహించిన సర్జరీ సక్సెస్ అయిందని సోమాజిగూడలోని యశోద వైద్యులు రాత్రి తెలిపారు. కేసీఆర్ ప్రస్తుతం డాక్టర్ల పర్యవేక్షణలో ఉన్నారు.



# రవాణా "బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ కు శుభాకాంక్షలు తెలిపిన

## కాంగ్రెస్ లీగల్ సెల్ న్యాయవాదులు

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధితెలంగాణ రాష్ట్ర రవాణా బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ ని తన నివాసంలో మర్యాదపూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సన్మానించారు కాంగ్రెస్ లీగల్ సెల్ న్యాయవాదులు ఈ సందర్భంగా మాట్లాడుతూ పొన్నం ప్రభాకర్ కు సరైన న్యాయం జరిగిందని ఎన్.ఎస్.యు.ఐ నుంచి ఎంపీ వరకు కాంగ్రెస్ బలోపేతానికి కృషి చేశారని తెలంగాణ ఉద్యమంలో ఎంపిగా కీలక పాత్ర పోషించారని రాష్ట్రం కోసం ఎంపీగా అనేక ఉద్యమాలు చేపట్టారని అన్నారు కాంగ్రెస్ పార్టీ నీ సోనియాగాంధీనితెలంగాణ ఇవ్వడాన్నికి ఒప్పించిన వాళ్లలో ఒకరు మంత్రి పొన్నం ప్రభాకర్ అని అన్నారు కాంగ్రెస్ లీగల్ సెల్ న్యాయవాదులు నేడు తెలంగాణ రాష్ట్ర మంత్రిగా రాష్ట్ర ప్రజలకు తన సేవలు అందుతాయని అన్నారు కాంగ్రెస్ లీగల్ సెల్ న్యాయవాదులు రాపర్తి వెంకటేష్ గౌడ్ రమేష్ చంద్ర గౌడ్ బొడ్డుపల్లి బిక్షపతి గౌడ్ మహమ్మద్ ముంతాజ్ పాషా ప్రసాద్ ఈశ్వర్ అంజయ్య గౌడ్ వెంకట రాములు పవన్ కుమార్ తదితర న్యాయవాదులు మంత్రి పొన్నం ప్రభాకర్ కు శుభాకాంక్షలు తెలిపారు

# బీసీ బిడ్డ బిర్ల అయిలయ్యకు మంత్రివర్గంలో స్థానం కల్పించాలి

## కాంగ్రెస్ నాయకులు ఒగ్గు మహేష్ కురుమ



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధియాదాద్రి భువనగిరి జిల్లాలో బీసీ సామాజిక వర్గానికి గొల్ల కురుమల సామాజిక వర్గానికి న్యాయం జరిగేలా ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్యకు మంత్రి పదవి ఇవ్వాలని కోరారు ఒగ్గు మహేష్, కురుమ బిఆర్ఎస్ పది సంవత్సరాల పాలనలో యాదాద్రి భువనగిరి జిల్లా అభివృద్ధికి నోచుకోలేదని అన్నారు యాదాద్రి భువనగిరి జిల్లా అభివృద్ధి చెందాలంటే బీసీ బిడ్డ బీర్ల అయిలయ్యకు మంత్రి పదవి కేటాయించాలని కోరారు రాష్ట్ర రాజధాని హైదరాబాద్ కి కూత వేటు దూరంలో ఉన్న ఆలేరు నియోజకవర్గ గత పాలకుల నిర్లక్ష్యం చేశారని అన్నారు బీర్ల అయిలయ్యకు మంత్రి వర్గంలో స్థానం కల్పించాలని యాదాద్రి భువనగిరి జిల్లా వెనుకబడిన వర్గాలు ఎస్సీ "ఎస్టీ "బీసీ" మైనార్టీల అభివృద్ధికి దోహదపడతాయని కోరారు కాంగ్రెస్ నాయకులు ఒగ్గు మహేష్ కురుమ



# తెలంగాణ నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్షను సాకారం చేసిన తెలంగాణ దేవత సోనియా గాంధీ

## హైకోర్టు న్యాయవాది పొన్నం అశోక్ గౌడ్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధిహైకోర్టు న్యాయవాది లీగల్ హ్యూమన్ రైట్స్ (ఆర్.పి.ఐ) టి పి సి సి పొన్నం అశోక్ గౌడ్ ఆధ్వర్యంలో ఘనంగా సోనియా గాంధీ 77వ జన్మదిన వేడుకలు జరిపారు కేక్ కట్ చేసి సోనియా గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన కాంగ్రెస్ లీగల్ సెల్ న్యాయవాదులు ఈ సందర్భంగా పొన్నం అశోక్ గౌడ్ మాట్లాడుతూ తెలంగాణ నాలుగు కోట్ల ప్రజల ఆకాంక్షను సాకారం చేసిన తెలంగాణ దేవత అని అన్నారు యావత్ భారతదేశానికి స్ఫూర్తి ప్రదాతగా 60 ఏళ్ల తెలంగాణ ప్రజల ఆకాంక్ష నెరవేర్చిన మన తెలంగాణ తల్లి సోనియాగాంధీని అన్నారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ లీగల్ సెల్ న్యాయవాదులు రాపర్తి వెంకటేష్ గౌడ్ రమేష్ చంద్ర గౌడ్ బొడ్డుపల్లి బిక్షపతి గౌడ్ మహమ్మద్ ముంతాజ్ పాషా ప్రసాద్ ఈశ్వర్ అంజయ్య గౌడ్ వెంకట రాములు పవన్ కుమార్ తదితర న్యాయవాదులు పాల్గొన్నారు

# ప్రపంచ స్థాయిలో పారా అట్లెంటిక్స్ జావలిన్ త్రో లో బంగారు పతకం సాధించిన.ఉప్పర శివాని

## అభినందనలు తెలిపిన సగర సంఘం నాయకులు



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధికర్నూల్ జిల్లాలోని పత్తికొండ నియోజకవర్గానికి చెందిన అత్యంత వెనుకబడిన బి.సి కులం అయినా సగర/ ఉప్పర సామాజిక వర్గానికి చెందిన ఉప్పర శివాని ప్రపంచ స్థాయిలో థాయిలాండ్ లో జరిగిన పారా అట్లెంటిక్స్ ఛాం పియన్షిప్లో పాల్గొని (F-46) విభాగంలో జావేలిన్ త్రో లో బంగారు పతకం సాధించింది ఉప్పర శివానిని తెలంగాణ సగర సంఘం నాయకుల తరపున ప్రత్యేకంగా ధన్యవాదాలు తెలియజేశారు భవి ష్యత్తులో అనేక మెడల్స్ సాధించి భారతదేశానికి మంచి పేరు ప్రఖ్యాతలు తీసుకురావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నామన్నారు తెలంగాణ సగర సంఘం నాయకులు అడిషనల్ పబ్లిక్ ప్రాస్క్యూటర్ ఆలేటి యాదగిరి సాగర్ ఎల్బీనగర్ సగర సంఘం నాయకులు సూధం శేఖర్ సాగర్ రాజీవ్ గాంధీ వెల్ఫేర్ అసోసియేషన్ నాయకులు కల్లెట్ల నర్సింగ్ సాగర్ సగర భగీరథ ఆత్మగౌరవ భావన ట్రస్ట్ మెంబర్ రాసాల వెంకటేష్ యాదాద్రి భువనగిరి జిల్లా వార్త మిర్రర్ స్టాఫ్ రిపోర్టర్ గణేష్ సాగర్ సహస్ర వేదిక్ సేవాసమితి వ్యవస్థాపక అధ్యక్షులు కల్లెట్ల అరుణ్ సాగర్

# సోనియాగాంధీ జన్మదిన సందర్భంగా చిత్రపటానికి పాలాభిషేకం చేసిన

## యువజన కాంగ్రెస్ కార్యదర్శి కొత్త వెంకట్ యాదవ్




చౌటుప్పల్, వార్త మిర్రర్ : తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన తల్లి సోనియా గాంధీ జన్మదిన సందర్భంగా చౌటుప్పల మండల కేంద్రంలోని రాజీవ్ స్మారక భవనం వద్ద సోనియాగాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేసిన వెంకట్ యాదవ్, అనంతరం వారు మాట్లాడుతూ నాలుగు కోట్ల తెలంగాణ ప్రజల ఆకాంక్షల నెరవేర్చిన తెలంగాణ తల్లి భారత జాతీయ కాంగ్రెస్ పార్టీ మాజీ అధ్యక్షురాలు సోనియాగాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు.,

# అధికారం పోయిందని అక్కసుతో మాట్లాడడం సరికాదు జగిత్యాల ఎమ్మెల్యే చౌకబారు విమర్శలు మానుకోవాలి

## ల మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి ధ్వజం



వార్త మిర్రర్ :జగిత్యాలజిల్లా ప్రతినిధి :డిసెంబర్ 9:అధికారం పోయిందనే అక్కసుతో బి ఆర్ ఎస్ కు చెందిన జగిత్యాల ఎమ్మెల్యే డాక్టర్ సంజయ్ కుమార్ చేసిన చౌకబారు విమర్శలు మానుకోవాలని పదేళ్లు అధికారంలో ఉండి గుడ్డి గుర్రాల పళ్ళు తోమారా అని జగిత్యాల జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తాటిపర్తి విజయలక్ష్మి దేవేందర్ రెడ్డి ప్రశ్నించారుజిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో శుక్రవారం విజయలక్ష్మి మాట్లాడుతూ రాయికల్ ప్రెస్ మీట్ లో ఎమ్మెల్సీజీవన్ రెడ్డి పై కాంగ్రెస్ ప్రభుత్వం పై చేసిన విమర్శలను మహిళా కాంగ్రెస్ పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నమ్మన్నారుకాంగ్రెస్ అధికారం చేపట్టడంతో అవినీతి పాలనతో అధికారం చెలయించిన బీఅర్ఎస్ పార్టీలో వణుకు మొదలైందని ఎమ్మెల్యే సంజయ్ మాటలు వింటే స్పష్టం అవుతొంద న్నార ంకాంగ్రెస్పార్టీ( పజాప్రభుత్వమ నిగుర్తుంచు కోవాలన్నారురైతు ప్రజా సంక్షేమమే లక్ష్యంగా కాంగ్రెస్ పార్టీ ఐదేళ్లు పాలనా సాగుతుందని గమనించాలని ఆమే హితవు పలికారు 2004-2014 వరకు ఇచ్చిన ఇందిరమ్మ పాలనలో ప్రజలు సంతోషంగా ఉన్నారని, గాలిలో మేడలతో ప్రజలు బీఅర్ఎస్ పాలనపై విసుగు చెందరన్నారు 2014-2023 వరకు మీ ప్రభుత్వం ఎన్ని ఇల్లు మంజూరు చేసిందో ప్రజలకు సమాధానం చెప్పాలని విజయలక్ష్మి ఎమ్మెల్యే కు సవాల్విసిరారుఇప్పుడు కట్టిన 4వేల ఇళ్ల ప్రాజెక్ట్ రూపాకల్పనా చేసింది కాంగ్రెస్ పార్టీ, జీవన్ రెడ్డి అని, ప్రస్తుతం కట్టిన డబుల్ బెడ్ రూం ఇళ్ల శంకుస్థాపన ఎమ్మెల్యే గా జీవన్ రెడ్డి హయాంలోనే జరిగిందని గుర్తు చేశారుప్రభుత్వం పాలనా పగ్గాలు చేపట్టి 24 గంటలు గడవక ముందే కల్యాణ లక్ష్మితో పాటు తులం బంగారం ఎప్పుడు ఇస్తారని మాట్లాడ్డం ఆరు గ్యారంటీ లు అమలు ఎదని ప్రశ్నించడం ఎమ్మెల్యే రాజకీయ అపరిపక్వతకు నిదర్శనమని విజయలక్ష్మి పేర్కొన్నారు కల్లాల్లో తుఫాన్ కారణంగా వడ్లు అమ్ముడుపోక రైతులు ఇబ్బందులు పడుతుంటే, గతంలో తరుగు పేరుతో దోపిడీకి రైతంగం గురైతే అధికారంలో ఉండి మిల్లర్ల దోపిడీ అడ్డుకోలేని వ్యక్తి రైతు ప్రభుత్వం, రైతు పక్షపాతిగా ఉన్న జీవన్ రెడ్డిని ప్రశ్నించడం విడ్డురంగా ఉందన్నారుతరుగు పేరుతో దోపిడీ చేసిన ప్రభుత్వంకు ప్రభుత్వం లో ప్రతినిధిగా ఉన్న ఎమ్మెల్యే సంజయ్ కుమార్ కు బోనస్ గురించి గాని మద్దతు ధర గురించి గాని, కౌలు రైతులకు ఇచ్చే పెట్టుబడి సాయం గురించి మాట్లాడే నైతిక హక్కు ఉందా అని ప్రశ్నించారుఇచ్చిన హామీలు నెరవేర్చే దిశగా కాంగ్రెస్ పార్టీ ముందుకు వెళ్తుందన్నారుప్రభుత్వం పై ఇప్పటినుంచే విషం చిమ్మడం మానుకోవాలని జీవన్ రెడ్డి పై విమర్శలు చేస్తే ఊరుకునేది లేదని ఎమ్మెల్యే తీరుపై విజయలక్ష్మి మండిపడ్డారు



# సిఎం ను అభినందించిన ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి


వార్త మిర్రర్ జగిత్యాల జిల్లా ప్రతినిధి : డిసెంబర్ 9:నూతనంగా తెలంగాణా ముఖ్యమంత్రిగా పదవి బాధ్యతలు చేపట్టినరేవంత్ రెడ్డిని కరీంనగర్ పట్టభద్రుల ఎమ్మెల్సీ తాటిపర్తి జీవన్ రెడ్డి అభినందించారు హైదరాబాద్ ప్రజాభవన్ లో సి ఎం ను మర్యాద పూర్వకంగా కలిసిన జీవన్ రెడ్డి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలియజేశారుసి ఎం ను కలిసిన వారిలో ఎమ్మెల్సీ తోపాటు బాలక్రిష్ణ రెడ్డి ఉన్నారు



# చర్లగూడెం ప్రాజెక్టు నిర్మాణం పనులు పూర్తి చేయాలి

## రాచకొండ ఉద్యమకారుల వేదిక అధ్యక్షులు బద్దుల కృష్ణ కుమార్ యాదవ్

సంస్థాన్ నారాయణపూర్,వార్త మిర్రర్ :గత ప్రభుత్వం హయాంలో ప్రారంభించిన చర్లగూడెం ప్రాజెక్టు పనులు పూర్తి చేయడానికి నిధులు మంజూరు చేసి ప్రాజెక్టు నిర్మాణంలో భూములు కోల్పోయిన నిర్వాసితులకు పరిహారం చెల్లించాలని రాచకొండ ఉద్యమకారుల వేదిక అధ్యక్షులు బద్దుల కృష్ణ కుమార్ అన్నారు.శనివారం నారాయణపూర్ మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో కృష్ణ కుమార్ మాట్లాడుతూ ఏడు సంవత్సరాల క్రిందట ప్రారంభమైన ఈ ప్రాజెక్టు పనులు ఇంతవరకు పూర్తి కాలేదన్నారు. చర్లగూడెం ప్రాజెక్టు పూర్తీ అయితే మునుగోడు నియోజకవర్గ పరిధిలోని అన్ని మండలాలకు సాగు త్రాగునీరు అందే అవకాశం ఉన్నదని తెలిపారు. ఈ ప్రాజెక్టు పరిధిలోని వివిధ ప్రాంతాలలో పర్యాటక రంగం అభివృద్ధి చెందే అవకాశం ఉందని గుర్తు చేశారు. ప్రాజెక్టులో చేపల పెంపకం వృత్తిలో వచ్చే ఆదాయంలో స్థానిక నిర్వాసితులకు స్థానం కల్పించాలని కోరారు. ప్రాజెక్టులో భూములు కోల్పోయిన రైతులకు ప్రభుత్వం ఇచ్చిన నిధులతో ఇతర ప్రాంతాలలో భూమిని కొనలేక కన్నీరు పెట్టుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఉన్నభూమి కోల్పోయి, ఉండే ఇల్లు ప్రాజెక్టులో మునిగిపోవడంతో తమ బ్రతుకులు కష్టాల పాలైనవని రైతులు గుండెలు బాదుకుంటున్నారని తెలిపారు. నూతనంగా అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం వెంటనే నిధులు మంజూరు చేసి పనులు ప్రారంభించాలని, ఈ ఆర్థిక సంవత్సరం కాలంలోనే నిధులు కేటాయించాలని ప్రభుత్వాన్ని కోరారు.ఈ కార్యక్రమంలో వలిగొండ యాదయ్య, పందుల రాజు,పేరే రమేష్ తదితరులు పాల్గొన్నారు.



# శంకర్‌పల్లిలో మహిళలకు ఉచిత బస్సు మహాలక్ష్మి స్కీం ప్రారంభం

శంకర్‌పల్లి: డిసెంబర్ 09: (వార్త మిర్రర్ న్యూస్):శంకర్‌పల్లిలో మహిళలకు ఉచిత బస్సు మహాలక్ష్మి స్కీం శనివారం ప్రారంభమైంది. ఆర్టీసీ కంట్రోలర్ గోపాల్ రెడ్డి లాంఛనంగా జెండా ఊపి ప్రారంభించారు. కంట్రోలర్ మాట్లాడుతూ రాష్ట్రంలో మహిళలు ఆర్టీసీ బస్సుల్లో ఉచితంగా ప్రయాణించవచ్చని పేర్కొన్నారు. మహిళలు గుర్తింపు కార్డును కండక్టర్ కు చూపిస్తున్నారు. బస్సులో ప్రయాణించే మహిళలు ఆనందం వ్యక్తం చేశారు. ఆర్టీసీ సిబ్బంది కరీం, మల్లారెడ్డి, సుభాన్ రెడ్డి ఉన్నారు.



# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేసిన బిజెపి మండల కార్యదర్శి బండమీది కిరణ్ కుమార్

సంస్థాన్ నారాయణపూర్,వార్త మిర్రర్ : నారాయణపూర్ మండలపుట్టపాక గ్రామనికి చెందిన చేరిపెల్లి లక్షయ్య చేనేత కార్మికుడు ఆరోగ్యం బాగలేక చనిపోవడం జరిగింది వారి కుటుంబాన్ని దశదిన సందర్భంగా పరామర్శించి వారి కుమారుడు చేరిపెల్లి రమేష్ కి బీజేపీ మండల కార్యదర్శి బండమీది కిరణ్ కుమార్ 5000/-రూ ఆర్థిక సాయం అందించి ఎల్లవేళలా ఏ ఇబ్బంది వచ్చినా అందుబాటులో ఉంటాము అని చెప్పి ఆపదలో ఉన్నవారి తప్పకుండా తమ వంతు సాయం చేస్తామని చెప్పారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు బండమీది రాజు, చేరిపెల్లి శ్రీను, గంజి సునీల్,గుండూరి అంబర్ నాథ్,శంకర్, శివ, నవీన్ ,నిఖిల్, మనోహర్, నగేష్ తదితరులు పాల్గొన్నారు.



# శ్రీమతి సోనియా గాంధీ పుట్టినరోజు వేడుకలను ఘనంగా నిర్వహించిన కాంగ్రెస్ కార్యకర్తలు

కథలాపూర్ మండల వార్త మిర్రర్ ప్రతినిధి డిసెంబర్ 09జగిత్యాల జిల్లాకథలాపూర్ మండల కేంద్రంలో శనివారం రోజున కాంగ్రెస్ అధ్యక్షులు కాయితీ నాగరాజు ఆధ్వర్యంలో శ్రీమతి సోనియా గాంధీ పుట్టినరోజు వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. అనంతరం కార్యకర్తలు పెద్ద ఎత్తున మిఠాయిలను పంపిణి చేసినారు.ఈ కార్యక్రమం లో బ్లాక్ అధ్యక్షులు ఎండి. అజీమ్,పోతారం ఎంపీటీసీ పులి శిరీష-హరిప్రసాద్, సీనియర్ నాయకులు వేల్పుల సత్యనారాయణ, యన్ యస్ యు ఐ ప్రెసిడెంట్ ఆకుల సంతోష్,శ్రీహరి, మండళోజి చారీ,కల్లెడ గంగాధర్,బైరా దేవ్,మాజీ సర్పంచ్ లింగా గౌడ్,ప్రేమ్ కుమార్, జక్కని గణేష్,కల్లెడ గంగాధర్,గోపిడి ధనంజయ్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు.



# అయ్యప్ప స్వామి మహా పడిపూజ కార్యక్రమంలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు ఉప్పల లింగస్వామి

సంస్థాన్ నారాయణపూర్,వార్త మిర్రర్: నారాయణపూర్ మండల కేంద్రానికి చెందిన రాసాల గాలయ్య, కుమారుడు రాసాల అంజి ఆధ్వర్యంలో అయ్యప్ప మహా పడిపూజ వారి స్వగృహం నందు ఘనంగా నిర్వహించారు. ఈ మహా పూజ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేన కాంగ్రెస్ పార్టీ ఉప్పల లింగస్వామి పూజా కార్యక్రమం పాల్గొనీ తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలోయాదాద్రి జిల్లా కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు మందుగుల బాలకృష్ణ, నారాయణపూర్ మాజీ సర్పంచ్ కోన్ రెడ్డి నరసింహ, రాచకొండ రమేష్ బాబు, విడం సాయి కుమార్, ఉప్పల నాగరాజు రాసాల వెంకటేష్,రాసాల యాదయ్య, అయ్యప్ప స్వాములు, భక్తులు పాల్గొన్నారు



# ఉస్మానియా యూనివర్సిటీలో ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

## ..... వలిగొండ నరసింహ, నల్లా లతా విశ్వజన్ ఎన్ పద్మ యాదవ్, కొండారెడ్డి పల్లి శేఖర్ ఆధ్వర్యంలో ఓయూ ఉద్యోగినులకు చీరల పంపిణీ

సికింద్రాబాద్, వార్త మిర్రర్ డిసెంబర్ 9 సోనియాగాంధీ జన్మదిన సందర్భంగా ఉస్మానియా యూనివర్సిటీలో వలిగొండ నరసింహ, నల్లా లతావిశ్వజన్,ఎన్ పద్మ యాదవ్, కొండారెడ్డి, పల్లి శేఖర్ ఆధ్వర్యంలో యూనివర్సిటీలోని మహిళా ఉద్యోగినులకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్ ఎస్ యూ నాయకులు తేజావత్ వెంకట్ నాయక్, ఈరెంటి విజయ్ మాదిగ రవితేజ ,ఈశ్వర్ లాల్, విజయ్ నాయక్ ,కరణ్ , నగేష్, మోహన్ నాయక్. భారీ సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ 60 ఏళ్ల తెలంగాణ ఆకాంక్షను నెరవేర్చిన సోనియా గాంధీ భగవంతుని కృపతో నిండు నూరేళ్లు ప్రజాసేవలో ఉండాలని ఆకాంక్షించారు. నియంత పరిపాలనపై అలుపెరుగని పోరాటం చేసి తెలంగాణ ప్రజా ప్రభుత్వ ఏర్పాతులో ముఖ్య భూమిక పోషించి ముఖ్యమంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన రేవంత్ రెడ్డికి యావత్ తెలంగాణ విద్యార్థి నిరుద్యోగుల పక్షాన శుభాకాంక్షలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు. అలాగే ఈ ప్రజా ప్రభుత్వంలో నిరుద్యోగుల పక్షాన ఉద్యోగ నియామకాలు సకాలంలోపూర్తిచేసి,యూనివర్సిటీలలో అసిస్టెంట్ ప్రొఫెసర్ల నియామకాలు త్వరితగతిన చేపట్టాలని విజ్ఞప్తి చేయడం జరిగింది.

# ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు

సంస్థాన్ నారాయణపూర్,వార్త మిర్రర్ :నారాయణపూర్ మండల కేంద్రంలోకాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ జన్మదిన వేడుకలను మండల కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఏపూరి సతీష్ అధ్యక్షతన ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా ఎంపీపీ గుత్తా ఉమా ప్రేమ్ చందర్ రెడ్డి,కాంగ్రెస్ నాయకులు ఉప్పల లింగస్వామి విచ్చేసి కేక్ కట్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా పలువురు ముఖ్య నాయకులు మాట్లాడుతూ విద్యార్థి అమరుల త్యాగలకు చలించిన సోనియా గాంధీ తెలంగాణ ప్రత్యేక రాష్ట్రాన్ని ఇవ్వడం జరిగిందని అన్నారు. దేశ రాజకీయాల్లో తీవ్ర అనిచిత ఏర్పడ్డ పరిస్థితిలో దేశ ప్రజలకు సంక్షేమం, అభిరుద్ధి ఫలాలను అందించి సోనియా తన మార్క్ ని పొందిందన్నారు. సామాన్యుల ఇబ్బందులను దృష్టిలో పెట్టుకుని అనేక చట్టాలను అమలు చేసిందన్నారు. ఉపాధి హామీ చట్టం, రైట్ టూ ఇంపరమేషన్, యాక్ట్, మహిళా రక్షణ చట్టాలు చాలా ముఖ్యమైనవన్నారు. కెసిఆర్ నియంతృత్వ పాలనలో తెలంగాణ ప్రజల ఆకాంక్ష నెరవేరాలేదని , యువతకు ఉద్యోగా నోటిఫికేషన్ లు ఇవ్వలేదని, అనేక పథకాల లో అవినీతి , దోపిడీ జరిగిందని అన్నారు. హరిజన, గిరిజన, వెనుకబడ్డ వర్గాలకు చేయూత లేదన్నారు. ప్రశ్నించే ప్రతిపక్షాల గొంతు నొక్కిపెటిందన్నారు. 10యేండ్ల కెసిఆర్ పాలనలో పేదలకు రేషన్ కార్డులు ఇవ్వలేక పోవడం బాధాకరం అన్నారు. రేవంత్ రెడ్డి సీఎం అయ్యాక దొరల గాడిలను బద్దలు కొట్టి ప్రజా పాలనా సాగించడం కోసం ప్రజా దర్బార్ పెట్టడం జరిగిందన్నారు. సోనియా ఆలోచలనో వచ్చిన మహాలక్ష్మి పథకం లో భాగంగా మహిళకు ఉచిత బస్సు ప్రయాణం అమలు చేయడం, 10 లక్షల రూపాయలతో ఆరోగ్య శ్రీ పథకం అమలులోకి రావడం శుభ



పరిణామం అన్నారు. మరో మూడు నెలలో మిగిలిన పథకాలను అమలు చేయడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, మంత్రివర్గం ప్రణాళికలు రూపొందిస్తున్నారని, ఇచ్చిన మాటకు కట్టుబడి కాంగ్రెస్ పాలనా సాగిస్తుందన్నారు. తెలంగాణలో కాంగ్రెస్ కు పట్టం కట్టిన ప్రజలందని కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రములో జిల్లా ఉపాధ్యక్షులు మందుగుల బాలకృష్ణ, సీనియర్ నాయకులు కరెంటోత్ బిక్షపతి నాయక్, మాజీ సర్పంచ్ కొండ్రెడ్డి నరసింహ, గణం అంజయ్య, కుక్కలా నర్సింంహా, యూత్ నాయకులు పగిల్లా శేఖర్,, రాచకొండ రమేష్ బాబు, చిలివేరు కృష్ణ, ఎస్టి విభాగం నాయకులు బాలు నాయక్, రమేష్ నాయక్, మల్లేష్,,సూర్వి ముత్యాలు, నరేష్, బల్గురి శివ, నవీన్,దుసరి వెంకటేష్, చిలివేరు శ్రీను, తదితరులు పాల్గొన్నారు.



## మాణిక్యేశ్వరి నగర్ లో ఘనంగా సోనియా గాంధీ బర్త్ డే వేడుకలు నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ శ్రేణులు

సికింద్రాబాద్,వార్త మిర్రర్ డిసెంబర్ 9.. సోనియాగాంధీ జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని మాణికేశ్వరి నగర్ బస్తి కాంగ్రెస్ నాయకులు బస్తి కమాన్ వద్ద సోనియా గాంధీ జన్మదిన కేకును కట్ చేసి సంబరాలు జరుపుకొని పలువురికి స్వీట్లు పంపిణీ చేశారు. తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీ జన్మదిన వేడుకలు జరుపుకోవడం సంతోషంగా ఉందని ఆ పార్టీ నాయకులు వరికుప్పల రవి పేర్కొన్నారు. కాంగ్రెస్ తీసుకువచ్చిన ఆరోగ్యారెంటీలు అమలు అవుతాయని పేర్కొన్నారు. అన్ని వర్గాల ప్రజల సంక్షేమం కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు వేముల శ్రీనివాస్, ఆలకుంట లింగయ్య, వెంకటేష్, కుమార్, రవీందర్, పి.శంకర్, అశోక్, రాజు, ప్రసాద్, కృష్ణ, ఎ.సి.నర్సింహ తో పాటు పలువురు పాల్గొన్నారు.



## జగిత్యాల జిల్లా మహిళలు యువతులు ఎలాంటి సమస్య ఉన్న నిర్భయంగా పోలీస్ లను సంప్రదించండి మహిళల రక్షణ కొరకే షీ టీం యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ టీంలు

వార్త మిర్రర్: జగిత్యాల జిల్లా ప్రతినిధి:డిసెంబర్ 9:విద్యార్థినులు మహిళలు అన్యాయానికి గురైనప్పుడు భయపడొద్దని ధైర్యంగా ముందుకు వచ్చి ఫిర్యాదు చేస్తే నిందితులపై కఠిన చర్యలు తీసుకుంటామని సైబర్ క్రైమ్ డిఎస్పీ రంగా రెడ్డి అన్నారుజిల్లా ఎస్పీ ఆదేశాలమేరకు ఈరోజు పొలస అగ్రికల్చర్ కళాశాలలో యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ వుమన్ సేఫ్టీ సైబర్ క్రైం షీ టీం అనే అంశంపై సదస్సు నిర్వహించారు ఈ సందర్భంగా డిఎస్పీ మాట్లాడుతూ మహిళలు మరియు చిన్న పిల్లల రక్షణ విషయంలో జిల్లా పోలీసు శాఖ పటిష్టమైన చర్యలు చేపట్టడం జరిగిందని తెలియజేశారు మానవ అక్రమ రవాణాను నిర్మూలించడానికి యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ ను జిల్లాలో ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు మహిళల పై పెరిగిపోతున్న నేరాల విషయంలో చాలా అప్రమత్తంగా ఉండాలని మహిళల భద్రత ఆకతాయిల వేధింపుల నుండి మహిళల రక్షణ కొరకు పోలీస్ శాఖ అధిక ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు పోలీస్ శాఖ మహిళా భద్రతకు కొరకు షి టీమ్స్ ఏర్పాటు ద్వారా ఎన్నో రకాల కార్యక్రమాలు చేపడుతూ విద్యార్థినీలు యువతులు మహిళలకు అవగాహన కల్పిస్తూ నిరంతరం వారికి అందుబాటులో ఉంటున్నదని చెప్పారు షీ టీమ్స్ నిర్వహణ విద్యార్థినులపై వేధింపులు మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించే పోకిరీలను అరెస్టు చేశామని కొంత మందిపై కేసులు నమోదు చేస్తూ మరికొందరికి వారి కుటుంబీకుల సమక్షంలో కోన్సిలింగ్ నిర్వహించామని అన్నారు మహిళలు ముఖ్యంగా సామాజిక మధ్యమాలైన ఫేస్ బుక్, వాట్స్ అప్, ఇన్ స్టాగ్రామ్ ల వినియోగంలో చాలా జాగ్రత్తగా ఉండాలని ఫోటోలు వీడియోలను పోస్ట్ చేసే సమయంలో వ్యక్తిగత భద్రతకు సంబంధించిన అన్ని రకాల చర్యలు తీసుకోవాలని సూచించారు ఎవరైనా ఆకతయులు మహిళలను,యువతులను వేధింపులకు గురిచేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇలాంటి ఆకతాయిల పై నిరంతరం షి టీమ్ బృందాలు పర్యవేక్షణ చేస్తున్నాయి అని అన్నారు. మహిళలు యువతులు ఎలాంటి సమస్య ఉన్న నిర్భయంగా సంప్రదించాలని, నేరుగా సంప్రదించలేని వారు డైల్ 100 గాని లేదా షీ టీమ్ 87126 70783 గాని లేదా సంబంధిత పోలీస్ స్టేషన్ కు సమాచారం ఇవ్వగలరు మీ యొక్క వివరాలు గోప్యంగా ఉంచడతాయని అన్నారుఈ కార్యక్రమంలో డీఎస్పీ రంగ రెడ్డి సీసీఎస్ ఎహెచ్ టీ యూ ఇన్చార్ ఇన్స్పెక్టర్ వేంకటేశ్వర్లు రూరల్ సీఐ అరిఫ్ అలీ ఖాన్ షీ టీం ఎఎస్ఐ మీర్జా వాలి భేగ్ ,డబల్యూ పీసీ పూజితసౌజన్య యువతీ యువకులు పాల్గొన్నారు



## బెజ్జంకి మండల కేంద్రములో తెలంగాణ ప్రదాత సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

వార్త మిర్రర్ సిద్దిపేట జిల్లా ప్రతినిధి డిసెంబర్ 9సిద్దిపేట జిల్లా బెజ్జంకి మండల కేంద్రములో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు ముక్కిస రత్నాకర్ రెడ్డి ఆధ్వర్యములో సోనియా గాంధీ జన్మదిన వేడుకలను పార్టీ శ్రేణులతో కలిసి డా. అంబేద్కర్ కూడలిలో కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు. అనంతరం బెజ్జంకి మండల కాంగ్రెస్ పార్టీ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమములో అగ్గిపెట్టె లేకుండా ఆత్మహత్యలకు ప్రోత్సహించడం వలన ఎంతో మంది ప్రాణత్యాగాలు చేసుకున్న విషయం తెలిసిందే.తెలంగాణ కోసం అమరులవుతున్న బిడ్డలను చూసి చలించిన శ్రీమతి సోనియా గాంధీ దేశములోని అన్ని పార్టీలను ఒప్పించి ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర కల సహకారం చేసిన ఘనత సోనియా గాంధీది.ఇన్నాళ్లు మేమే కొట్లాడి తెచ్చినాం,సావునోట్లే తలపెట్టినం అని చెప్పుకుని తొమ్మిదేళ్లు పాలించారు. ప్రత్యేక తెలంగాణ బంగారు తెలంగాణ అవుతుందని రెండుసార్లు అవకాశమిస్తే వాళ్ళ ఇల్లు బంగారుమయమయ్యాయి, గాని ప్రజలకేమి ఒరగలేదని ఈ సారి తెలంగాణ ఇచ్చిన కాంగ్రెస్ పార్టీకి అవకాశమిచ్చారు అన్నారు. రాష్ట్ర ప్రజల కోసం ప్రతి కుటుంబానికి సమానంగా లబ్ది చేకూరే ఆరు గ్యారంటీలను హామీ అమలునకు తీసుకొచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం. కాబట్టి ఎన్నికల కోసం ఎలాగైతే సమర్ధవంతంగా ప్రతి ఇంటికి వెళ్లి ఓట్లకోసం ప్రచారం చేశామో అదే విధంగా మనవంతు భాద్యతగా ప్రతి కుటుంబ సమస్యలు ప్రభుత్వ సహకారం, పథకాల అమలు కూడా ప్రతి ఒక్కరికి చేరేలా చూసుకునేందుకు సిద్ధమవ్వాలని, అక్రమాలకు తావివ్వకుండా జవాబుదారిగా ఉందామని పార్టీశ్రేణులకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమములో పోతిరెడ్డి రాజశేఖర్ గూడెల్లి శ్రీకాంత్, మైల ప్రభాకర్, రొడ్డ మల్లేశం, జనగాం శంకర్, కొంపెల్లి రాములు, పులి కృష్ణ, చెప్యాల శ్రీనివాస్,రావుల నర్సయ్య, మాంకాళి ప్రవీణ్, పోతిరెడ్డి మధుసూదన్, చెట్టి రాజు, బండి వేణు, లింగాల శ్రీనివాస్, మానాల రవి, దోనె వెంకటేశ్వర్ రావు, చిలువేరు శ్రీనివాస్ రెడ్డి, మహమ్మద్ జానీ, బండిపల్లి రాజు, జెల్ల ప్రభాకర్ ,జేరిపోతు మధు, బొనగం రాజేశం, మాంకాళి బాబు ,కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు



## జీడి అమర్నాథ్ గౌడ్ ఆధ్వర్యంలో లాలాపేట్ లో ఘనంగా సోనియా గాంధీ బర్త్ డే వేడుకలు

### వందలాది మందికి అన్నదాన కార్యక్రమం నిర్వహించిన అమర్నాథ్ గౌడ్

సికింద్రాబాద్, వార్త మిర్రర్ డిసెంబర్ 9... తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియా గాంధీ అని సికింద్రాబాద్ కాంగ్రెస్ పార్టీ కాంటెస్టడ్ ఎమ్మెల్యే ఆదం సంతోష్ పేర్కొన్నారు. తార్నాక డివిజన్ లోని లాలాపేట్ లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు జీడీ అమర్నాథ్ గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ అగ్రనేత సోనియా గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. కేకులు కట్ చేసి సోనియా గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆదం సంతోష్ మాట్లాడుతూ...సంక్షేమమే ధ్యేయంగా సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ప్రజారంజక పాలననే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల వేళ ఇచ్చిన హామీలైన 6 గ్యారెంటీల్లో రెండు గ్యారెంటీలను ప్రభుత్వం కొలువుదీరిన రెండు రోజుల్లోనే అమలుకు శ్రీకారం చుట్టినట్లు వెల్లడించారు. ఇందిరమ్మ రాజ్య స్థాపనకు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టిన ప్రజలకు పేరుపేరునా ధన్యవాదాలన్నారు. ఈ కార్యక్రమంలో జీడిఅమర్నాథ్ గౌడ్, జీడి అనిత మాడ పద్మావతి మాడ శైలేందర్ దాడిగా సందీప్ రాజ్, బ్రహ్మాజీ,గంటరాజ్,కిషోర్,శైలేందేర్,శేఖర్ గౌడ్, స్వరూప రాణి, బాబా,అశోక్,జాకెరీ,రాజు,అనిల్ తో పాటు పలువురు పాల్గొన్నారు.



## ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలను నిర్వహించిన వెంకటా పూర్ గ్రామ కాంగ్రెస్ కుటుంబం

కోరుట్ల వార్త మిర్రర్ ప్రతినిధి డిసెంబర్ 9.కాంగ్రెస్ ప్రభుత్వం చేతల ప్రభుత్వం.. వెంకటాపూర్ గ్రామ కాంగ్రెస్ కుటుంబం.జగిత్యాల జిల్లా కోరుట్ల మండలం వెంకటాపూర్ గ్రామములో కాంగ్రెస్ కుటుంబము ఎంతో ఉత్సాహంతో తెలంగాణ ప్రదాత తల్లి సోనియా గాంధీ పుట్టిన రోజు పురస్కరించుకుని కేక్ కట్ చేసి సంబరాలు జరుపుకున్నారు..అనంతరం కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం చేతల ప్రభుత్వం అని, ప్రభుత్వం కొలువుదీరిన రెండు రోజుల్లోనే సోనియమ్మ పుట్టిన రోజు సందర్భంగా రెండు గ్యారంటీ లైన మహాలక్ష్మి పథకం మహిళలకు ఉచిత బస్ ప్రయాణం,చేయూత రాజీవ్ ఆరోగ్యశ్రీ వైద్య సాయం 10 లక్షలను నేటి నుంచి అమలు చేయడం పట్ల హర్షం వ్యక్తం చేస్తూ సంబరాలు జరుపుకున్నారు.ఈ పథకాలను కోరుట్ల ప్రజానీకం సద్వినియోగం చేసుకోవాలని ప్రజలకు సూచించడం జరిగింది..ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు....



## వలిగొండలో ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

వలిగొండ వార్త మిర్రర్ డిసెంబర్ 9 తెలంగాణ ఇచ్చిన దేవత సోనియా గాంధీ అని ఎంపీపీ నూతి రమేష్ రాజు అన్నారు, శనివారం మండల కేంద్రంలోని రాజీవ్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ అధినేత్రి సోనియా గాంధీ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ మండల పట్టణ అధ్యక్షులు పాశం సత్తిరెడ్డి కంకల కిష్టయ్య ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు,ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,సంక్షేమమే ధ్యేయంగా సీఎం రేవంత్ రెడ్డి సారథ్యంలో రాష్ట్ర ప్రభుత్వం పనిచేస్తుందన్నారు, ప్రజారంజక పాలననే ధ్యేయంగా కాంగ్రెస్ పార్టీ ఎన్నికల వేళ ఇచ్చిన హామీలైన 6 గ్యారెంటీల్లో రెండు గ్యారెంటీలను ప్రభుత్వం కొలువుదీరిన రెండు రోజుల్లోనే అమలుకు శ్రీకారం చుట్టినట్లు వెల్లడించారు,ఇందిరమ్మ రాజ్య స్థాపనకు కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టిన ప్రజలకు పేరుపేరునా ధన్యవాదాలు తెలిపారు,ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బోళ్ల లలిత శ్రీనివాస్ మాజీ ఎంపీపీ బడుగుసత్యనారాయణ బద్దం సంజీవరెడ్డి మండల ఎన్ ఎస్ ఐ ఉపాధ్యక్షులు బద్దం మచ్చ గిరి చిలుగూరి సత్తిరెడ్డి గుండు దానయ్య దైవదినం పల్లెర్ల రాజు పబ్బు సురేందర్ బత్తిని సహదేవ్ కాసుల వెంకన్న బద్దం నరసింహ జంగం శంకరయ్య ఎస్ కె సమ్మద్ మైసోల్ల ప్రవీణ్ ఎస్ కే.సయ్యద్ పాష నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

వలిగొండ వార్త మిర్రర్ డిసెంబర్ 9యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు మండల కేంద్రంలో తెలంగాణ రాష్ట్ర ప్రదాత సోనియా గాంధీ జన్మదిన వేడుకలను పురస్కరించుకుని ఆత్మకూరు మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి,ఎంపీపీ తండ మంగమ్మ శ్రీశైలం గౌడ్ కేక్ కట్ చేసి ఘనంగా నిర్వహించారు, అనంతరం వారు మాట్లాడుతూ ఆంధ్రలో పార్టీని కోల్పోయిన సరే తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్షల మేరకు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు కృషి చేసిన సోనియా గాంధీకి ప్రజలు నమ్మి అధికారం ఇచ్చినందుకు వారి ఆకాంక్షలను నెరవేర్చే దిశగా ప్రజా సంక్షేమం అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి,ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్య నాయకత్వంలో పని చేస్తామని నేడు సోనియా గాంధీ జన్మదినోత్సవం సందర్భంగా మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం,తెల్ల రేషన్ కార్డు దారులకు 10 లక్షల రూపాయలతో ఆరోగ్య శ్రీ పథకాలను నేడు మధ్యాహ్నం నుండి,ప్రారంభించుకోవడంజరుగుతుందన్నారుఈ కార్యక్రమంలో పాక్స్ చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి,పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కందడి అనంత రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్దులు, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు జన్నాయికోడె నగేష్,మండల ఎంపీటీసీ ఫోరం అధ్యక్షులు మర్యాల వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ సోలిపురం మల్లారెడ్డి,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోతగాని మల్లేశం,కిసాన్ సెల్ మండల అధ్యక్షులు నాగం లక్ష్మారెడ్డి,ఓబిసి మండల అధ్యక్షులు బత్తిని ఉప్పలయ్య, మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పాశం వినోద వెంకట్ రెడ్డి,ఎస్సీ సెల్ ఏనుతుల నగేష్,ఉపసర్పంచ్ దొంతరబోయిన నవ్య భాస్కర్,పాక్స్ డైరెక్టర్ నోముల వెంకట్ రెడ్డి,మాజీ మార్కెట్ డైరెక్టర్ తుమ్మల నర్సి రెడ్డి,మాజీ ఎంపీటీసీ దిగోజు నర్సింహా చారి, నాయకులు బాషబోయిన పాపయ్య,మామిడి మోహన్ రెడ్డి,పినింటి మోహన్ రెడ్డి, గుండేగాని ఐలయ్య,, పాశం అనంత రెడ్డి, జన్నాయి కోడె యుగెందర్,కోరే కనకయ్య,తవిటి వెంకటేశ్వర్లు,మొలుగురిసత్యనారయణ, ఎన్ ఎస్ యు ఐ జిల్లా ప్రధాన కార్యదర్శి తొండల అనిల్,యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు గుండేగాని కిరణ్,ఎన్ ఎస్ యు ఐ పట్టణ అధ్యక్షులు లోడి మహేష్ యూత్ కాంగ్రెస్ నాయకులు తవిటి రాజు,గడ్డం హరీష్, తదితరులు పాల్గొన్నారు.



## కెసిఆర్ కు 250 గజాల ఇంటి స్థలం కేటాయించాలి..డాక్టర్ పిడమర్తి రవి

### ఓయూ జేసీ నాయకులు రహీం ఆధ్వర్యంలో ఓయులో ఘనంగా సోనియా గాంధీ బర్త్ డే వేడుకలు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ డిసెంబర్ 9.. మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ సెక్రటేరియట్ కట్టాను ప్రగతిభవన్ కట్టాను అనేక కట్టడాలు కట్టాను కానీ సొంత ఇల్లు నిర్మాణం చేసుకోలేకపోయాను అనడం చాలా హాస్యాస్పదం అని, ప్రజల తెలంగాణలో ప్రతి ఉద్యమకారునికి సమ న్యాయం చేయడం కోసమే కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిందని, అందులో భాగంగా ముఖ్యమంత్రి కేసీఆర్ కు 250 గజాల ఇంటి స్థలం కేటాయించాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి విజ్ఞప్తి చేశారు. సోనియాగాంధీ 77వ జయంతి ఉత్సవాలను ఉస్మానియా యూనివర్సిటీ ఆర్ట్స్ కాలేజీ ఆవరణంలో టీఎస్ మరియు ఓయు జేఏసీ నాయకులు రహీం ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విద్యార్థి జేఏసీ వ్యవస్థాపక చైర్మన్, తెలంగాణ రాష్ట్ర తొలి ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ డాక్టర్ పిడమర్తి రవి పాల్గొని మాట్లాడుతూ ప్రాజెక్టుల పేరుతో వేల కోట్లు తిన్న కేసీఆర్ కు సొంత ఇల్లు నిర్మించుకోలేని స్థితిలో ఉన్నాడంటే ఈ రాష్ట్ర ప్రజలు ఎవరు నమ్ముతారని అన్నారు. అన్ని రాజకీయ పార్టీలలో ఉన్న ఉద్యమకారులను గుర్తించి ప్రతి ఉద్యమకారానికి 250 గజాల ఇంటి స్థలాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం కేటాయించడానికి స్వాగతిస్తున్నామని అందుకు సంబంధించిన గైడ్లైన్స్ విడుదల కావడం ఆనందదాయకం అని అన్నారు. టిఆర్ఎస్ ప్రభుత్వంలో ఉద్యమకారులకు తీవ్రంగా అన్యాయం జరిగిందని అది దృష్టిలో పెట్టుకొని కాంగ్రెస్ ప్రభుత్వంలో ఉద్యమకారులకు సముచితస్థానం కల్పించే విధంగా తొలి అడుగు పడిందని అన్నారు. ఉస్మానియా యూనివర్సిటీ నూతన వసతి గృహాల నిర్మాణం కోసం యూనివర్సిటీ అభివృద్ధి కోసం కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దపీతం వేస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో బిఎస్ఎఫ్ రాష్ట్ర కన్వీనర్ బోరెల్లి సురేష్, టిబిఆర్ఎస్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ బొమ్మెర స్టాలిన్, గిరిజన మహాశక్తి రాష్ట్ర అధ్యక్షులు చందర్ నాయక్, ఓయూ జేఏసీ నాయకులు కాంపాటి వెంకట్, కవిత, మాదిగ జేఏసీ నాయకులు జోగు గణేష్ ,నక్క మహేష్, రేవంత్, సంతోష్ రావు,మాలశేఖర్,సాయిబాబా, మధు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.



## నేటి నుంచి తెలంగాణ ప్రభుత్వం మహాలక్ష్మి పథకం అమలు

కోరుట్ల వార్త మిర్రర్ ప్రతినిధి, డిసెంబర్ 9 కోరుట్ల డిపో బస్టాండ్ లో మహాలక్ష్మి పథకం ఆవిష్కరణలో భాగంగా పల్లె వెలుగు మరియు ఎక్స్ప్రెస్ బస్సులలో మహిళలకి, బాలికలకి ఎక్స్ జెండర్ లు ఉచితంగా ప్రయాణించేటట్లు గా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, లాంచనంగా 1.30 ని"లకు ప్రారంభించిన తర్వాత కోరుట్ల డిపో బస్టాండ్ లో టి.ప్రమీల ట్రాఫిక్ ఇంచార్జి రిబ్బన్ కటింగ్ ద్వారా మహాలక్ష్మి పథకం ను ప్రారంభించడం జరిగింది. ఇట్టి కార్యక్రమంలో సెక్యూరిటీ హెడ్ కానిస్టేబుల్ మహేందర్ రెడ్డి, సెక్యూరిటీ సిబ్బంది ఏ.డి.సి ఎన్ కె రావు, కార్గో మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ రమేష్,అధిక సంఖ్యలో ఉద్యోగులు, బస్టాండ్ లోని ప్రయాణికులు పాల్గొన్నారు.

## సోనియా గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు
## కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కంచి రాములు



వలిగొండ వార్త మిర్రర్డిసెంబర్ 9యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని గోలిగూడెం గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షుడు కంచి రాములు శనివారం రోజున మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియా గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు,తెలంగాణ ప్రజల కోసం బడుగు బలహీన వర్గాలు మధ్యతరగతి కుటుంబాల వారి కోసం 6 సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన సోనియా గాంధీకి ధన్యవాదాలు తెలియజేశారు, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మొదటగా 2 పథకాలను డిసెంబర్ 9 న ప్రారంభించి అమలు చేయడం చాలా సంతోషంగా ఉందని అన్నారు,మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, ఆరోగ్యశ్రీని 10 లక్షల వరకు వర్తింపజేయడం చాలా అద్భుతం అని అన్నారు.

## అల్లం కిరణ్ మెమోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో టాలెంట్ టెస్ట్

మిర్యాలగూడ :- 9 ( వార్త మిర్రర్) అల్లం కిరణ్ కుమార్ 16వ వర్ధంతిని పురస్కరించుకొని మిర్యాలగూడ పట్టణ హైస్కూల్ విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహిస్తున్నట్లు వ్యవస్థాపకులు కేతనపల్లి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. శనివారం పత్రిక ప్రకటన ద్వారా విషయాన్ని తెలియజేశారు. ఈ సందర్భంగా కేతనపల్లి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ఈనెల 12వ తేదీన ఉదయం 10 గంటలనుండి 11 గంటల వరకు లోటస్ హైస్కూల్ హనుమాన్ పేట ఫ్లై ఓవర్ దగ్గర గల పాఠశాలలో 8 ,9 ,10 తరగతి విద్యార్థులకు " రైతులు ఎందుకు తను పండించిన పంటకు తాను ధర నిర్ణయించలేక పోతున్నారు" అనే అంశం పైన వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరుగుతుందని సంబంధిత పాఠశాలల నుండి పది మంది విద్యార్థులను ఎంపిక చేసి వ్యాసరచనకు పోటీలకు పంపవలసిందిగా పాఠశాలల యాజమాన్యాలను కోరారు. ఈ వ్యాసరచన పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు ఈనెల 13వ తేదీన జరిగే అల్లం కిరణ్ వర్ధంతి సమావేశంలో ప్రముఖుల చేత బహుమతి ప్రధానోత్సవం ఉంటుందని అన్నారు.



## రాయికల్ లో సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి డిసెంబర్ 9రాయికల్ పట్టణంలోని గాంధీ చౌక్ వద్ద సోనియా గాంధీ జన్మదిన వేడుకలను కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షులు రవీందర్ రావు, పట్టణ అధ్యక్షులు మ్యాకల రమేష్ లు మాట్లాడుతూ తెలంగాణ ఇచ్చిన తెలంగాణ తల్లి సోనియమ్మ జన్మదిన వేడుకలను సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో ఉచిత బస్సు పథకం ప్రవేశపెట్టిందని అట్టి పథకాన్ని మహిళలు రాష్ట్ర వ్యాప్తంగా వినియోగించుకోవాలని సూచించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఇచ్చిన గుర్తింపు కార్డులు చూపించి ప్రయాణం ఉచితంగా చేయవచ్చని తెలిపారు. గత తొమ్మిదేళ్ల బిఆర్ఎస్ నియంతృత్వ పాలనలో అనేక హామీలు ఇచ్చి ప్రజలను నయవంచన చేసినారని గడిల పాలన నుండి విముక్తి కలిగి తెలంగాణ ప్రజలు స్వేచ్ఛయుత ప్రజాస్వామ్యం వైపు అడుగులు వేయ్యాడం శుభ సూచకం అని రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఆరు గ్యారెంటీ లు తప్పక అమలు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గుర్రం మహేందర్ గౌడ్, ఎద్దండి దివాకర్, కోయ్యడి మహిపాల్, ఎద్దండి భుమరెడ్డి, షంషీర్,లక్ష్మీనారాయణ,గన్నవరం ప్రభాకర్, రెడ్డి,రాజశేఖర్ మహమ్మద్ షాకీర్, సాగర్, ఖాలీల్,సతీష్, రాంకీ,సాయి, రాకేష్ నాయక్,భూమయ్య,మహేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.




## క్లీన్ టాయిలెట్ క్యాంపియన్

కోరుట్ల వార్త మిర్రర్ ప్రతినిధి, డిసెంబర్ 9.కోరుట్ల పట్టణం లో స్వచ్ఛ భారత్ లో భాగంగా డిసెంబర్ 5 నుండి 25 వరకు క్లీన్ టాయిలెట్ క్యాంపియన్ నిర్వహించడం జరుగుతుందిదీనిలో భాగంగా ఈరోజు దుర్గ భవాని మహిళా పొదుపు సంఘంనకు చెందిన మహిళలు పబ్లిక్ టాయిలెట్ వద్దకు చేరుకొని టాయిలెట్ పరిసర ప్రాంతాలను శుభ్రం చేయడమే కాకుండా పరిసర ప్రాంతాలను అందమైన ముగ్గుల తో అలంకరించడం జరిగింది. మరియు పబ్లిక్ టాయిలెట్ వద్ద సేవలందిస్తున్న మహిళకు శాలువాతో సన్మానించారు. అంతేకాకుండా ఈ క్యాంపియన్ భాగంగా కోరుట్ల పట్టణంలోని ప్రజలు మరియు పరిసర ప్రాంతాల నుంచి కోరుట్ల పట్టణానికి వచ్చేటటువంటి ప్రజలు పట్టణంలోని పబ్లిక్ టాయిలెట్లను ఉపయోగించుకుని కోరుట్ల పట్టణాన్ని బహిరంగ మలమూత్ర విసర్జన లేని పట్టణంగా మార్చడం కొరకు సహకరించాలని కోరడం జరిగింది.



## వేముల వీరేశం నీ కలిసిన నాయకులు

చిట్యాల వార్తా మిర్రర్:హైదరాబాద్ లోని ఎమ్మెల్యే కోటర్స్ లో నూతన ఎన్నికైన నకిరేకల్ నియోజవర్గం ఎమ్మెల్యే వేముల వీరేశం నీ చిట్యాల నాయకుడు కోసనం. అశోక్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఏరుపుల పరమేష్, కుక్కల మోహన్, మారగోని ఆంజనేయులు, కోనేటి కృష్ణ, జిట్ట రవి, పాల్గొన్నారు



## మహాలక్ష్మి బస్సు ప్రయాణం
## ఉచితం పథకం మహిళలకు కాంగ్రెస్ పట్టం
### కౌన్సిలర్ మ్యకల అనురాధ

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి డిసెంబర్ 9రాయికల్ పట్టణంలోని అంగడి బజార్ లో కాంగ్రెస్ పార్టీ మహిళ విభాగం అధ్వర్యంలో మహాలక్ష్మి బస్సు ఉచితం పథకం అమలు సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎమ్మెల్సీ జీవన్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు అనంతరం కౌన్సిలర్ మ్యకల అనురాధ ,పట్టణ కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం అధ్యక్షురాలుతాటిపాముల మమత లు మాట్లాడుతూ గత తొమ్మిది సంవత్సరాలుగా టిఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలను నయవంచన చేసిందని మహిళలకు ప్రాధాన్యత ఇవ్వలేదని కానీ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన రెండు రోజుల్లోనే అరు గ్యారెంటీ లలో ఒకటైన మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం పథకం మధ్యాహ్నం నుండి అమలు చేస్తున్నామని, మహిళలు కేంద్ర రాష్ట్ర ప్రభుత్వ జారి చేసిన ఏ కార్డు అయినా తమ వెంట తీసుకుని తెలంగాణవ్యాప్తంగా ఉచిత బస్సు ప్రయాణం చేయవచ్చు, అని ఇట్టి పథకం బస్సులో ప్రయాణం చేసే నిరుపేద మహిళలకు చాలా ఉపయోగపడుతుందని అన్నారుఅనంతరం బస్సులో మహిళ ప్రయాణికులకు పుష్పాలను మరియు స్వీట్లు అందజేసి సంబరాలు చేసుకున్నారు, ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిటిసి ఎద్దండి సింధుజా,కటుకం సులోచన, షర్మిళ, కోయ్యాడి సానాజా,లావణ్య నాయకులు మ్యకల రమేష్, ఎద్దండి దివాకర్,కొయ్యడి మహిపాల్, ఎద్దండి భూమా రెడ్డి బాపురపు నర్సయ్య,ఎండీ షాకిర్,సతీష్,తదితరులు పాల్గొన్నారు

## హర్షం వ్యక్తం చేసిన
## కాంగ్రెస్ పార్టీ నాయకుడు లోడంగి నరేష్



మోత్కూర్ డిసెంబర్ 9( వార్త మిర్రర్ న్యూస్)తుంగతుర్తి కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి మందుల సామేలు అఖండ మెజార్టీతో గెలిపించిన తుంగతుర్తి ప్రజలకు సదర్ షాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు లోడంగి నరేష్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు



## టీపీసీసీ జాయింట్ సెక్రెటరీ ఏగూరి ఉదయ్ కుమార్ ఆధ్వర్యంలో
## ఓయులో ఘనంగా సోనియా గాంధీ బర్త్ డే వేడుకలు

సికింద్రాబాద్, వార్త మిర్రర్ డిసెంబర్ 9 ...తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీ కి తెలంగాణ ప్రజలు కృతజ్ఞతతో కాంగ్రెస్ ను గెలిపించారని టీపీసీసీ మాజీ జాయింట్ సెక్రెటరీ, ఓయూ పరిశోధక విద్యార్థి ఏగూరి ఉదయ్ కుమార్ పేర్కొన్నారు. ఏ గురి ఉదయ్ కుమార్ ఆధ్వర్యంలో ఓయూ ఆర్ట్స్ కళాశాల ఎదుట కాంగ్రెస్ పార్టీ అగ్రనేత సోనియా గాంధీ బర్డే వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. భారీ కేకును కట్ చేసి విద్యార్థులకు ప్రజలకు పంపిణీ చేశారు. తెలంగాణ ఇచ్చిన సోనియా గాంధీని ప్రజలు ఎప్పటికీ మర్చిపోరన్నారు. రాష్ట్రంలో సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి సంక్షేమం దిశగా సాగుతుందని పేర్కొన్నారు. అన్ని వర్గాల సంక్షేమం అభివృద్ధి కేవలం కాంగ్రెస్ తో నే సాధ్యమన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ రాష్ట్ర నాయకులు గడ్డం శ్రీనివాస్, టీజీవీబీ రాష్ట్ర అధ్యక్షులు శివరాత్రి ప్రశాంత్, ఓ యు అధ్యక్షులు తూము నవీన్ యాదవ్, లింగస్వామి, జేఏసీ నాయకులు, కాంగ్రెస్ నాయకులు జంపాల రాజేష్ తో పాటు పలువురు పాల్గొన్నారు.



## ఎంపీపీ సంధ్యారాణి సురేందర్ నాయక్ ప్రత్యేక పూజలు

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి డిసెంబర్ 9డాక్టర్ సంజయ్ కుమార్ రెండవసారి ఎమ్మెల్యేగా విజయం సాధించినందుకు గాను మరియు కెసిఆర్ త్వరగా కోలుకోవాలని రాయికల్ మండలంలోని కొత్తపేట శ్రీ రాజరాజేశ్వర నాగాలయంలో ఎంపీపీ సంధ్యారాణి సురేందర్ నాయక్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ బత్తిని రాజేశం, ఎంపీటీసీ మందుల శ్రీనివాస్, ఆలయ చైర్మన్ ధన కంటి ప్రవీణ్, నాయకులు చిన్న నరసయ్య, షరీపోద్దిన్ తదితరులు పాల్గొన్నారు



## ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు

వార్త మిర్రర్ జడ్చర్ల డిసెంబర్ 09 :రాజాపూర్ మండల కేంద్రంలోని ముఖ్య కూడలిలో శనివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు సోనియా గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మండల అధ్యక్షులు కృష్ణయ్య యాదవ్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమ చరిత్ర తెలిసిన నాయకురాలుగా ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో కాంగ్రెస్ కు భారీగా నష్టం జరుగుతుందని తెలిసి కూడా ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసిన ఘనత సోనియాగాంధీ అన్నారు. ఆంధ్రాలో పార్టీ భూస్థాపితమైన తెలంగాణలోనైనా కాంగ్రెస్ పార్టీ గెలుస్తుందని భావించి రాష్ట్రాన్ని ప్రకటించినప్పటికీ కాంగ్రెస్ పార్టీని విశ్వసించకుండా ప్రజలు అప్పట్లో తెరాస ప్రభుత్వానికి మద్దతుగా నిలిచారు అయినా ప్రజాక్షేత్రంలో పోరాడి ప్రజా అవసరాల ఏమిటో తెలుసుకొని అందుకు అనుగుణంగా 2023 ఎన్నికల్లో ఆరు గ్యారంటీలతో ముందుకొచ్చి పది సంవత్సరాలు పాలనలో ఉన్న బారాసా ప్రభుత్వాన్ని గద్దె దింపే విధంగా ప్రజల చెంతకు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో ను కార్యకర్తల ద్వారా చేర్చగలిగారు. అంతటి మహోన్నతమైన నాయకురాలు సోనియాగాంధీ జన్మదిన వేడుకలను నిర్వహించడం చాలా సంతోషకరం అన్నారు. ఆమె యొక్క జన్మదిన వేడుకలను పురస్కరించుకొని ఆరు గ్యారెంటీలలో మహాలక్ష్మి చేయూత పథకాన్ని ప్రారంభించి రాష్ట్రంలోని ఏ ఆర్టీసీ బస్సులోనైనా ఎక్కడినుంచి ఎక్కడికైనా వయస్సుతో నిమిత్తం లేకుండా మహిళలు ప్రయాణించేందుకు వీలుగా ఉచిత బస్సు సౌకర్యం కల్పించారన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



## మేడిపల్లి మరియు భీమారం
## మండలంలో సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

వార్త మిర్రర్ మేడిపల్లి ప్రతినిధి, డిసెంబర్ 09:జగిత్యాల జిల్లా వేములవాడ నియోజకవర్గంలోని మేడిపల్లి మరియు భీమారం మండలంలో శనివారం రోజున కాంగ్రెస్ పార్టీ మాజీ ఏఐసీసీ అధ్యక్షురాలు సోనియా గాంధీ జన్మదిన వేడుకలు పురస్కరించుకొని ఈరోజు మండల కేంద్రంలో కేక్ కట్ చేశారు. అనంతరం సోనియాగాంధీ జన్మదిన సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన 6 గ్యారంటీలో నుండి ఈరోజు నుండి మహిళలకు బస్సులో ఉచిత ప్రయాణం మరియు 10 లక్షల ఆరోగ్యశ్రీ ఈరోజు నుండి ఈ రెండు గ్యా గ్యారంటీలను మొదలుపెట్టడం జరిగింది అని వివరించి మేడిపల్లి మరియు భీమారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏనుగు రమేష్ రెడ్డి మరియు సింగి రెడ్డి నరేష్ రెడ్డి ప్రజలకు వివరించి చెప్పారు. ఈ కార్యక్రమంలో మేడిపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు రమేష్ రెడ్డి మరియు భీమారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సింగ్ రెడ్డి నరేష్ రెడ్డి మరియు రెండు మండలాల వివిధ హోదాలో ఉన్న కాంగ్రెస్ నాయకులు మరియు ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

నడిగూడెం, వార్త మిర్రర్, డిసెంబర్,09సూర్యాపేట జిల్లా, నడిగూడెం మండల కేంద్రం లో కాంగ్రెస్ పార్టీ అధినాయకురాలు తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియాగాంధీ 78వ జన్మదిన వేడుకలను మండల కేంద్రంతో పాటు అన్ని గ్రామాలలో ఘనంగా నిర్వహించారు. అనంతరం అంబేద్కర్,జగ్జీవన్ రామ్ ల చౌరస్తానందు మండల పార్టీ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకల్లో మండల పార్టీ అధ్యక్షుడు బూత్కూరు వెంకటరెడ్డి మండల కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి కేక్ కట్ చేశారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియాగాంధీకి కృతజ్ఞతగా తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చి సోనియాగాంధీ రుణం తీర్చుకున్నారున్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలకు సమాన న్యాయం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ గుండు శ్రీనివాస్,ప్రధాన కార్యదర్శి వేపూరి సుదీర్, మండల పరిషత్ ఉపాధ్యక్షులు బడేటి వెంకటేశ్వర్లు, సర్పంచులు, గడ్డం నాగలక్ష్మి మల్లేష్ యాదవ్, గుర్రం నీలిమా గాంధీ ఎంపీటీసీ గుండు శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు దేవబత్తిని రమేష్ ప్రసాద్, బాణాల నాగరాజ్, మొక్క బిక్షపతి, కళింగ రెడ్డి,రేపాల పురుషోత్తం, పందిరి వెంకటరెడ్డి, దున్నా శ్రీనివాస్ గుజ్జా అంజి, పల్లప్ శ్రీనివాస్ గుండు లింగరాజు గుండు గుండు విజయ రామారావు కాసాని శివకృష్ణ వేల్పుల సోమయ్య బొడ్డు గోవర్ధన్,నలమాద వీరబాబు, దున్న రాజు వల్లెపు శ్రీనివాస్, పుట్ట చంద్రయ్య,కంభంపాటి శ్రీనివాస్, నాగవరపు దున్న లింగయ్య పాతకోట్ల రాము, బూరుగడ్డ థామస్, గంటెపంగు విజయ్, దున్నా శ్రీకాంత్, దేవరంగుల నాగభూషణం, కాసాను బిక్షం, వెంకన్న, నాగరాజు సందీప్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు...



## పెంబట్ల శ్రీ దుబ్బా రాజేశ్వర స్వామి
## ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించిన బిఆర్ఎస్ శ్రేణులు

వార్త మిర్రర్ రాయికల్/సారంగాపూర్ ప్రతినిధి డిసెంబర్ 9సారంగాపూర్ మండలంలోని పెంబట్ల ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ దుబ్బా రాజేశ్వర స్వామి ఆలయంలో జెడ్ పి టి సి మనోహర్ ఆధ్వర్యంలో తెలంగాణ మాజి ముఖ్యమంత్రి బిఆర్ఎస్ పార్టీ అధినేత కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ఆరోగ్యం మెరుగు పడాలని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జెడ్ పి టి సి మనోహర్ రెడ్డి, వైస్ ఎంపీపీ సొల్లు సురేందర్, మండల అధ్యక్షులు గుర్రం రాజేందర్ రెడ్డి,ఉపాధ్యక్షులు తేలు రాజు, లచ్చక్క పేట సర్పంచ రమణ రావు, తోడేటి శేఖర్ గౌడ్, గురునాథం మల్లారెడ్డి, మర్రిపెల్లి రాజేశం, ఏనుగుల మల్లేశం తదితరులు పాల్గొన్నారు.



## అఖిలభారత విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ )రాష్ట్ర కార్యవర్గ సభ్యుడిగా నేతికర్ శివ

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధిదేశ రాజధాని ఢిల్లీలో నిర్వహిస్తున్న అఖిలభారత విద్యార్థి పరిషత్(ఏబీవీపీ) 69వ జాతీయ మహాసభల్లో కొత్త కార్యవర్గాన్ని ఎన్నుకోవడం జరిగిందని ఇందులో భాగంగా వనస్థలిపురం డివిజన్ కుచెందిన నేతికర్ శివ ను రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా నియమించడం జరిగిందని తెలిపారు.ఎంసీజే చదువుతున్న నేతికర్ శివ తన నియామకాని ఏబీవీపీ రాష్ట్ర అధ్యక్షుడు జానారెడ్డి కార్యదర్శి ఝాన్సీ ప్రకటించడం జరిగింది అని నేతికార్ శివ తెలిపారు.ఈ సందర్భంగా శివ మాట్లాడుతూ తన పై నమ్మకం ఉంచి బాధ్యత ఇచ్చినందుకు రాష్ట్ర శాఖ పెద్దలకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఇచ్చిన పదవి సంతోషంగా బాధ్యతగా పనిచేస్తానని విద్యార్థుల సమస్యల పరిష్కారానికి నిరంతర కృషి చేస్తారని అన్నారు యువత సమాజ సేవలో విస్తృతం గా పాల్గొనాలని ఆయన సూచించారు.



## ఘనంగా సోనియా గాంధీ జన్మ దినోత్సవ వేడుకలు

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ డిసెంబర్ 09 యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)ఏఐసీసీ మాజీ అధ్యక్షురాలు తెలంగాణ రాష్ట్ర ప్రధాత సోనియా గాంధీ జన్మదినోత్సవ వేడుకలను పురస్కరించుకుని ఆత్మకూరు(ఎం) మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాస లక్ష్మారెడ్డి, ఎంపీపీ తండ మంగమ్మ శ్రీశైలం గౌడ్ కేక్ కట్ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ ఆంధ్ర లో పార్టీని కోల్పోయిన సరే తెలంగాణ రాష్ట్ర ప్రజల ఆకాంక్షల మేరకు తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు కృషి చేసిన సోనియా గాంధీజికి ప్రజలు నమ్మి అధికారం ఇచ్చినందుకు వారి ఆకాంక్షలను నెరవేర్చే దిశగా ప్రజా సంక్షేమం అభివృద్ధి కోసం ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి మరియు ఆలేరు శాసన సభ్యులు బీర్ల ఐలయ్యల నాయకత్వంలో పని చేస్తామని నేడు సోనియా గాంధీ జన్మ దినోత్సవం సందర్భంగా మహిళలకు ఉచిత ఆర్టీసీ బస్సు ప్రయాణం, తెల్ల రేషన్ కార్డు దారులకు 10 లక్షల రూపాయలతో ఆరోగ్య శ్రీ పథకాలను నేడు మధ్యాహ్నం నుండి ప్రారంభించుకోవడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో పాక్స్ చైర్మన్ జిల్లాల శేఖర్ రెడ్డి,పార్టీ మండల ప్రధాన కార్యదర్శి కందడి అనంత రెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ముద్దసాని సిద్దులు గౌడ్, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు జన్నాయికోడె నగేష్,మండల ఎంపీటీసీ ఫోరం అధ్యక్షులు మర్యాల వెంకటేశ్వర్లు, ఎంపీటీసీ సోలిపురం మల్లారెడ్డి,పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పోతగాని మల్లేశం,కిసాన్ సెల్ మండల అధ్యక్షులు నాగం లక్ష్మారెడ్డి, ఓబిసి మండల అధ్యక్షులు బీర్ల ఫౌండేషన్ ఆలేరు నియోజకవర్గ ఇంచార్జి బత్తిని ఉప్పలయ్య గౌడ్, మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు పాశం వినోద వెంకట్ రెడ్డి,ఎస్సీ సెల్ ఏనుతుల నగేష్,ఉపసర్పంచ్ దొంతరబోయిన నవ్య భాస్కర్, పాక్స్ డైరెక్టర్ నోముల వెంకట్ రెడ్డి,మాజీ మార్కెట్ డైరెక్టర్ తుమ్మల నర్సి రెడ్డి, మాజీ ఎంపీటీసీ దిగోజు నర్సింహా చారి, నాయకులు బాషబోయిన పాపయ్య, మామిడి మోహన్ రెడ్డి, పినింటి మోహన్ రెడ్డి, గుండేగాని ఐలయ్య, ఎద్దు వెంకటేశ్వర్లు,పైళ్ల దామోదర్ రెడ్డి ,మొలుగు ఉపేందర్ గుప్తా, పాశం అనంత రెడ్డి, జన్నాయి కోడె యుగెందర్ , పంజాల నర్సయ్య , కానుకుంట్ల యాదగిరి, కోరే మల్లేశం, రంగ స్వామి,రంగ శ్రీను వరికుప్పల శేఖర్, కోరే కనకయ్య, కొండపల్లి ముత్యాలు, ఎలగందుల శ్రీను,ఉగ్గే నరేష్,కూరెళ్ల అనిల్, తవిటి వెంకటేశ్వర్లు,మొలుగురి సత్యనారయణ,ఎన్ఎస్యూఐ జిల్లా ప్రధాన కార్యదర్శి తొండల అనిల్, యూత్ కాంగ్రెస్ పట్టణ అధ్యక్షులు గుండేగాని కిరణ్, ఎన్ఎస్యూఐ పట్టణ అధ్యక్షులు లోడి మహేష్, యూత్ కాంగ్రెస్ నాయకులు తవిటి రాజు,గడ్డం హరీష్,లోడి రాజు, పోలేపాక గణేశ్, విద్యసాగర్, క్రాంతి,శ్రీకాంత్,మధు,పవన్, సాయి,మహేష్,మనోజ్,సంజయ్ తదితరులు పాల్గొన్నారు.



## భాగ్యలక్ష్మి మాత సాక్షిగా... ప్రజా సంక్షేమమే ధ్యేయం

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ డిసెంబర్ 09 : తెలంగాణ బిజెపి రాష్ట్ర రథసారథి, కేంద్రమంత్రి కిషన్ రెడ్డి ఆధ్వర్యంలో మన సంస్కృతి - సాంప్రదాయాలను గౌరవిస్తూ భాగ్యలక్ష్మి అమ్మవారి ఆశీర్వాదాలు అందుకున్న నూతనంగా ఎన్నికైన తెలంగాణ రాష్ట్ర బిజెపి శాసనసభ్యులు.



## కొరటికల్ కారోబార్ పెండెం సత్యపాల్ కుటుంబానికి ఆత్మకూరు(ఎం) మండల గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ 5000/-ల ఆర్థిక సహాయం

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ డిసెంబర్ 09 :యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం)మండలం కొరటికల్ గ్రామ కారోబార్ పెండెం సత్య పాల్ నేత ఆకస్మికంగా చనిపో యినందున వారికి ఆత్మకూర్(ఎం)మండల గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ తరపున 5000/-ల రూపాయల ఆర్థిక సహాయం వారి కుటుంబ సభ్యులకు ఇవ్వనైనది. మండల గౌరవ అధ్యక్షులు నోముల స్వామి, అధ్యక్షులు కూరెళ్ళ కిష్టయ్య, ఉపాధ్యక్షులు రాగటి శ్రీనివాస్, సీనియర్ నాయకులు మేడే యాదయ్య, పోలేపాక నరసింహ, సుంచు చంద్రయ్య, సుంచు కిష్టయ్య, పబ్బతి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేసిన రేవంత్ రెడ్డికి శుభాకాంక్షలు

## తెలంగాణాలో కులగణనపై క్యాబినెట్ తీర్మానం చేయాలి.. ప్రగతి భవన్ ను జ్యోతిబా పూలే ప్రజా భవన్ గా మార్చడాన్ని స్వాగతిస్తున్నాం దాసు సురేశ్ అధ్యక్షులు -బీసీ రాజ్యాధికార సమితి



హైదరాబాద్ వార్త మిర్రర్ ప్రతినిధి....రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి గా ఏర్పడిన నూతన తెలంగాణ ప్రభుత్వానికి శుభాకాంక్షలు తెలియజేస్తున్నామని బీసీ రాజ్యాధికార సమితి అధ్యక్షులు దాసు సురేష్ శనివారం బాగ్ లింగంపల్లి లోని కేంద్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో తెలిపారు.తెలంగాణ ప్రగతి భవన్ ను మహాత్మా జ్యోతిబాపూలే ప్రజా భవన్ గా మార్చినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేసారు..బీసీలకు గత ప్రభుత్వంలో ఎటువంటి ఆర్థిక సహకారం అందకపోవడంతో బీసీలు ఆర్థికంగా, రాజకీయంగా తీవ్ర నష్టాన్ని ఎదుర్కోవాల్సి వచ్చిందని పేర్కొన్నారు.. బీసీల కష్టాలను దూరం చేయడానికి బీసీలకు ప్రత్యేకమైన బడ్జెట్ను ఏర్పాటు చేయాల్సిందిగా బీసీ రాజ్యాధికార సమితి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని కోరుతుందన్నారు.తెలంగాణాలో కులగణనను నిర్వహించడానికి క్యాబినెట్ తీర్మానం చేసి బీహార్ వలే ప్రక్రియను వెంటనే ప్రారంభించాలన్నారు తద్వారా రాబోయే రోజుల్లో జరిగే స్థానిక సంస్థల ఎన్నికలలో బీసీల అవకాశాలను 42 శాతానికి పెంచుతామన్న కాంగ్రెస్ పార్టీ హామీని అమలు పరచడానికి అనుకూలత ఏర్పడుతుందన్నారు.. బీసీ ఫెడరేషన్లు కార్పొరేషన్లకు పాలకమండలి లను ఏర్పాటు చేసి బీసీల నాయకత్వాన్ని బలోపేతం చేయడానికి కృషి చేయాలన్నారు.. 9 ఏళ్లుగా నిర్వహణకు నోచుకోని చేతివృత్తుల సహకార సంఘాలకు వెంటనే ఎన్నికలను నిర్వహించాలని కోరారు.. అసెంబ్లీ లో బీసీల ప్రాతినిధ్యం అరకొరగా ఉన్న నేపథ్యంలో బీసీలకు నామినేటెడ్ పదవులు కేటాయించి బీసీల రాజకీయ అవకాశాలను పెంపొందించాలని దాసు సురేష్ కోరారు..అసెంబ్లీ ఎన్నికలలో ప్రభుత్వ వ్యతిరేక శక్తులను ఏకీకరణ చేసే విషయంలో కాంగ్రెస్ విజయం సాధించిందనీ , గత ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను ఎత్తిచూపడంలో బీసీ రాజ్యాధికార సమితి ముందున్నదనీ తెలిపారు.. గతంలో తాము చేసిన ప్రజా పోరాటాలకు కాంగ్రెస్ పార్టీ అండగా ఉన్నదనీ , కాంగ్రెస్ హయాంలో కొనసాగే ప్రభుత్వంలో బీసీల ఆకాంక్షలు నెరవేరేలా పాలసీల రూపకల్పనకు సంపూర్ణంగా సహకరిస్తామని దాసు సురేష్ తెలిపారు.. చేతివృత్తి ,కులవృత్తిదారులకు,శ్రామిక జీవులకు ప్రభుత్వం పూర్తిస్థాయిలో అందుబాటులో ఉండాలని కోరారు.ప్రతి కొత్త జిల్లాలో బీసీ సాధికారత భవనాలను ఏర్పాటు చేయాలని కోరారు.. ఈ కార్యక్రమంలో బీసీ రాజ్యాధికా సమితి గ్రేటర్ హైదరాబాద్ మహిళా అధ్యక్షురాలు బండారు పద్మావతి, మీడియా కన్వీనర్ మారేపల్లి లక్ష్మణ్ ,ప్రధాన కార్యదర్శి గోశిక స్వప్న,బీసీ సీనియర్ నాయకురాలు మట్ట జయంతి ,వర్కింగ్ ప్రెసిడెంట్ పారసాని దుర్గేష్, మహిళా సెక్రటరీ శ్రీలత, కేంద్ర కమిటీ సభ్యులు బండారు బైద్యనాథ్, సీనియర్ మాజీ వికలాంగుల కార్పొరేషన్ చైర్మన్ పంగ నర్సింహులు యాదవ్,కోషిగ అనికేత్ ,కామిశెట్టి కృష్ణ , దాసు బలరాం, ఎస్ లక్ష్మి తదితరులు పాల్గొన్నారు..

## తెలంగాణ తల్లి సోనియగాంధీకి జన్మదిన శుభాకాంక్షలు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పైళ్ళ శేఖర్ రెడ్డి



వలిగొండ వార్త మిర్రర్ డిసెంబర్ 9యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని పులిగిల్ల గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పైళ్ల శేఖర్ రెడ్డి మీడియాతో మాట్లాడుతూ తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియా గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు, డిసెంబర్ 9న తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకటించిన సోనియ గాంధీకి తెలంగాణ ప్రజలు జన్మ జన్మలకు రుణపడి ఉంటారని అన్నారు,అదే కాకుండా తెలంగాణ ప్రజల కోసం బడుగు బలహీన వర్గాలు మధ్యతరగతి కుటుంబాల వారి కోసం ఆరు సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టిన సోనియా గాంధీకి ధన్యవాదాలు తెలియజేశారు, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మొదటగా 2 పథకాలను డిసెంబర్ 9,2023న అమలు చేయడం చాలా సంతోషంగా ఉందనిఅన్నారు,మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం,ఆరోగ్యశ్రీని 10 లక్షల వరకు వర్తింపజేయడం చాలా అద్భుతం అని అన్నారు.

## తెలంగాణ రాష్ట్ర ప్రధాత సోనియా గాంధీ జన్మదిన వేడుకలు




ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ డిసెంబర్ 09 యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం)మండలం తిమ్మాపురం గ్రామంలో శనివారం రోజున తెలంగాణ రాష్ట్ర ప్రధాత అఖిల భారత కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియా గాంధీ జన్మదిన కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ గ్రామ శాఖ అధ్యక్షులైన గొడ్డటి ఎల్లయ్య యాదవ్ మరియు గ్రామ సర్పంచ్ కోమిరెల్లి రాంరెడ్డిల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి సోనియా గాంధీకి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు తుమ్మల సుదర్శన్ రెడ్డి,కోస్న కిష్టయ్య యాదవ్, తోల్పునూరి అంజయ్య గౌడ్, నోముల లక్ష్మీనర్సింహ రెడ్డి, యూత్ కాంగ్రెస్ నాయకులు కోస్న మల్లేషం యాదవ్,తోటకూరి స్వామి యాదవ్, తోటకూరి సంధ్య మల్లేష్ యాదవ్,కోస్న నరేష్ యాదవ్, తుమ్మల నరెందర్ రెడ్డి, తుమ్మల గోపాల్ రెడ్డి, నోముల అంజిరెడ్డి,కార్యకర్తలు పాల్గొని తమ సంతోషాన్ని ఒకరితో ఒకరు పంచుకున్నారు.



## బొమ్మలరామారం ఎంపీపీ నూతన గృహప్రవేశం కార్యక్రమంలో పాల్గొన్న డిసిసిబి చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి

ఆత్మకూరు(ఎం)వార్త మిర్రర్ డిసెంబర్ 09 : యాదాద్రి భువనగిరి జిల్లా బొమ్మలరామారం మండలం ప్యారారం గ్రామంలో ఎంపీపీ చిమ్ముల సుధీర్ రెడ్డి నూతన గృహప్రవేశం మరియు వారి కూతురు నూతన వస్త్రాలంకరణ కార్యక్రమంలో పాల్గొన్న ఉమ్మడి నల్లగొండ జిల్లా డీసీసీబీ చైర్మన్, టెస్కాబ్ వైస్ చైర్మన్ గొంగిడి మహేందర్ రెడ్డి, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు కల్లూరి రాంచంద్రా రెడ్డి మరియు మండల నాయకులు.



## ఘనంగా సోనియా గాంధీ జన్మదిన వేడుకలు పాల్గొన్న మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి

చిట్యాల వార్తా మిర్రర్:చిట్యాల పట్టణంలోని శ్రీ కనకదుర్గమ్మ గుడి సెంటర్లో. సోనియా గాంధీ 78వ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్మన్ కోమటిరెడ్డి చిన్న వెంకటరెడ్డి ముఖ్యఅతిథిగా విచ్చేశారు అనంతరం చైర్మన్ మాట్లాడుతూ. సోనియా గాంధీ జన్మదిన సందర్భంగా నూతనంగా ఏర్పడ్డ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం ఏర్పాటు చేసిందని అన్నారు.ఈ కార్యక్రమం కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు జడల చిన్న మల్లయ్య అధ్యక్షతన నిర్వహించడం జరిగిందిఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ ప్రధాన కార్యదర్శి పోకల దేవదాసు, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గుడిపాటి లక్ష్మీనరసింహ,మాజీ జెడ్పిటిసి చేపూరి యాదయ్య, కాటం వెంకటేశం,ఎద్దులపూరి కృష్ణ, ఏనుగు అంజిరెడ్డి, బట్టు ఐలేష్, రేముడాల లింగస్వామి కోమటిరెడ్డి రామిరెడ్డి,చేపూరి మారయ్య, జిట్టా చంద్రకాంత్ ,ఇబ్రహీం, సాగర్ల గోవర్ధన్, ఎల్ల మల్లేష్, చెరుకుపల్లి శ్రీశైలం,బొబ్బలి రామ్ రెడ్డి, ,జంపాల వెంకన్న,రేముడల మధు, పోకల యేసు,పాల శివ, ,జిట్ట చిన్నస్వామి,దేశపాక రాజేష్, ,కోమిడాల నర్సిరెడ్డి,జిట్టా బిక్షం, దామనురి సైదులు,గంగాపురం గణేష్,ఎండి ముబీన్, నూనె శ్రీకాంత్,కుక్కల దిలీప్.(టిల్లు), తాండూరు చంద్రం, గో0ద్ర మహేందర్ రెడ్డి,ఎడ్ల మహాలింగం, గాలి యాదగిరి, నూనె శ్రీను, రేముడల యాదయ్య,ఎస్కే కరీం, మరియు వివిధ గ్రామాల సర్పంచులు , ఎంపీటీసీలు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు



## పాత్రికేయుని మృతికి సంతాపం, ఆర్టిక సహకారం

వార్త మిర్రర్ రాయికల్ ప్రతినిధి డిసెంబర్ 9రాయికల్ లో ఇటీవల మరణించిన సీనియర్ పాత్రికేయుడు ముంజ ధర్మపురి మృతికి గోపా మండల శాఖ ఆధ్వర్యంలో శనివారం సంతాపం పాటించారు . రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులర్పించారు . మృతుడు కుటుంబానికి రూ 5 వేల ఆర్థిక సహాయం అంద చేశారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షుడు బత్తిని నిరంజన్ గౌడ్ ప్రధాన కార్యదర్శి పోతుగంటి సురేష్ గౌడ్ కోశాధికారి గుగ్గిళ్ళ రాము గౌడ్ జిల్లా ఉపాధ్యక్షులు పొన్నం రమేష్ గౌడ్ మోసరపు శ్రీధర్ రాజేందర్ సాగర్ శివకుమార్ తదితరులు పాల్గొన్నారు



## సబితా ఇంద్రారెడ్డి అనే నేను

వార్త మిర్రర్ డిసెంబర్ 9 : శాసన సభలో మహేశ్వరం ఎమ్మెల్యేగా ప్రమాణ స్వీకారం చేసిన సబితా ఇంద్రారెడ్డి.ఇప్పటివరకు రెండు సార్లు చేవెళ్ల నుండి,మూడు సార్లు మహేశ్వరం నియోజకవర్గ ఎమ్మెల్యేగా ఎన్నికై శాసన సభలో ప్రమాణ స్వీకారాలు చేసిన సబితమ్మ.




## ఘనంగా తెలంగాణ దేవత సోనియామ్మ జన్మదిన వేడుకలు


అడ్డగూడూరు డిసెంబర్ 9( వార్త మిర్రర్ న్యూస్) తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియా గాంధీ పుట్టినరోజు సందర్భంగా అడ్డగూడూర్ మండల కేంద్రంలో కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియచేయటం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పోలేబోయిన లింగయ్య యాదవ్ హాజరై కేక్ కట్ చేసి కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలపడం జరిగింది ఈకార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ రాచకొండ రమేష్ పట్టణ అధ్యక్షులు పూలపెల్లి సోమిరెడ్డి అడ్డగూడూర్ ఎంపీటీసీ పెండలా భారతమ్మ పాండు కాంగ్రెస్ పార్టీ మహిళా విభాగం నాయకులు కార్యకర్తలు యువజన నాయకులు తదితరులు పాల్గొన్నారు

## బీర్ల అయిలయ్య అనే నేను



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధిలేరు ఎమ్మెల్యేగా నూతనంగా ఎన్నికైన బిర్ల అయిలయ్య సచివాలయంలో ఎమ్మెల్యేగా ప్రమాణస్వీకారం చేశారు సభ నియామకాలకు కట్టుబడి ఉంటానని వాటిని అనుసరిస్తానని సభ మర్యాదలను పాటిస్తానని సంప్రదాయాన్ని గౌరవిస్తానని దైవసాక్షిగా ప్రమాణం చేశారు ఆలేరు ఎమ్మెల్యే బిర్ల అయిలయ్య

## కుంభం అనిల్ కుమార్ రెడ్డి అనే నేను



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధిభువనగిరి ఎమ్మెల్యేగా నూతనంగా ఎన్నికైన కుంభం అనిల్ కుమార్ రెడ్డి సచివాలయంలో ఎమ్మెల్యేగా ప్రమాణస్వీకారం చేశారు సభ నియామకాలకు కట్టుబడి ఉంటానని వాటిని అనుసరిస్తానని సభ మర్యాదలను పాటిస్తానని సంప్రదాయాన్ని గౌరవిస్తానని దైవసాక్షిగా ప్రమాణం చేశారు భువనగిరి ఎమ్మెల్యే కుంభం అనిల్ కుమార్ రెడ్డి



## మహాలక్ష్మి పథకం ప్రారంభించిన.మున్సిపాలిటీ చైర్మన్ ఎన్ రెడ్డి రాజు

వార్త మిర్రర్ న్యూస్ చౌటుప్పల్ డిసెంబర్ 09చౌటుప్పల పట్టణ కేంద్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన మహాలక్ష్మి పథకంలో భాగంగా ఆర్టీసీ బస్సులో మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని మున్సిపల్ చైర్ పర్సన్ వెన్ రెడ్డి రాజు చైర్మన్ ప్రారంభించారు. తధానంతరం మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీ బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణం పథకం అమల్లోకి రావడం ఆడబిడ్డలకు సంతోషం వ్యక్తం చేశారు. బస్సుల, బస్టాండ్ల సందడిగా మారాయి. కండక్టర్లు మహిళలక జీరో టికెట్ అందిస్తున్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టినటువంటి ఆరు గ్యారెంటీ పథకాలలో రెండు గ్యారెంటీ పథకాలను సోనియా గాంధీ జన్మదినం సందర్భంగా ఈ పథకాలను ప్రారంభించడం జరిగినది.మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం కల్పించడం పట్ల మహిళలు సంతోషం వ్యక్తం చేశారు. చెప్పిన హామీని నిలబెట్టుకునే ప్రభుత్వం కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వమని అన్నారు. బస్సులోని ఎక్కినటువంటి ప్రయాణికులను ఉచిత బస్సు సౌకర్యం ఎలా ఉన్నదని వారిని అడిగి తెలుసుకున్నారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆకుల ఇంద్రాసేనా రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు బోయ దేవేందర్, మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సుర్వి నరసింహ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉబ్బు వెంకటయ్య,మొగుదాల రమేష్ గౌడ్, కౌన్సిలర్ కొయ్యడ సైదులు, కాసర్ల శ్రీనివాస్ రెడ్డి, కామిషెట్టి భాస్కర్, పల్సం సత్యం తదితర సీనియర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు..



## కోరిన కోరికలు తీర్చే కొంగుబంగారం మరకత లింగం

శంకర్‌పల్లి: డిసెంబర్ 09: (వార్త మిర్రర్ న్యూస్): శంకర్‌పల్లి మండల పరిధిలోని చందిప్ప గ్రామంలో ఆకుపచ్చ మరకత శివలింగం ఉండడం ఎంతో అదృష్టం అని పట్టణానికి చెందిన శ్రీ వివేకానంద హై స్కూల్ పూర్వపు విద్యార్థులు అన్నారు. ఈ సందర్భంగా కార్తీక మాస శనివారం ఆడపడుచులంతా స్వామి సన్నిధిలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేసి, స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ ఆవరణలో ఉసిరి, పిండి దీపాలు వెలిగించారు. మహిళలు మాట్లాడుతూ చాళుక్య రాజులు వెయ్యిల క్రితం ఈ ఆలయంలో స్థాపించిన మహిమగల మరకత శివలింగాన్ని దర్శించుకోవడం పూర్వజన్మ సుకృతం అని అన్నారు. స్వామివారిని దర్శించుకున్న వారిలో శ్రీలత, గాయత్రి, స్రవంతి, స్వాతి, సంధ్య, శ్రీలక్ష్మి, శిల్ప, అర్చన, త్రివేణి ఉన్నారు.



## శ్రీ శ్రీ శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయంలో నిత్య అన్నదాన కార్యక్రమం

వార్త మిర్రర్ న్యూస్ చౌటుప్పల్ డిసెంబర్ 09చౌటుప్పల్ మున్సిపాలిటీ కేంద్రంలోని శ్రీ బాలాజీ రామకృష్ణ దేవాలయం లో నిత్య అన్నదానం కార్యక్రమం 20వ రోజు అన్నదానం కార్యక్రమం నిర్వహించడం జరిగింది. అన్నదాల పోషకులు బోడ్డుపల్లి మైశయ్య యాదమ్మ దంపతులు చేతుల మీదుగా అన్నదానం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో చెరకు అశోక్ గౌడ్ గురుస్వామి, చెవగొని మహేష్ గౌడ్ గురుస్వామి, చోల్లేటి మల్లేష్ చారిగురుస్వామి, కళ్లెం నాగరాజు గౌడ్ గురుస్వామి, బత్తుల మల్లేష్ గౌడ్ గురుస్వామి, వంగూరి శ్రీనుస్వామి, చెరకు రాము గౌడ్ గురుస్వామి, పొల్గస్ రాజు, అన్నదానం నిర్వకులు తొర్పునురి నర్సిహ్మా గౌడ్ సన్నిధానం స్వాములు మేకల అనిల్ గణేష్ గౌడ్ మీసాల శ్రీకాంత్ మార్గం శేఖర్ అందోజు సన్నిధ్ చారి చెరకు చైతన్య గౌడ్ తదితరులు పాల్గొన్నారు..



## మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వం పల్లి సత్యనారాయణని మర్యాద పూర్వకంగా కలిసిన బెజ్జంకి మండల కాంగ్రెస్ నాయకులు

వార్త మిర్రర్ సిద్దిపేట జిల్లా ప్రతినిధి డిసెంబర్ 9బెజ్జంకి మండల కాంగ్రెస్ నాయకులు శనివారం రోజున మానకొండూరు నియోజకవర్గ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ని తన నివాసంలో మర్యాద పూర్వకంగా కలిసి గిఫ్ట్, పుష్పగుచ్చంతో,శాలువాతో ఘనంగా సన్మానించారు. అనంతరం కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ ఎమ్మెల్యే గా నన్ను గెలిపించిన మాన కొండూర్ నియోజకవర్గ ప్రజలు,బెజ్జంకి మండల కాంగ్రెస్ నాయకులు నా గెలుపుకు సహకరించిన ప్రతి ఒక్కరికి కార్యకర్తలకు శుభాకాంక్షలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు దామోదర్,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ముక్కిస రత్నాకర్ రెడ్డి, రావుల నర్సయ్య,మదూసుధన్ రెడ్డి, రెడ్డి,జిల్లా ప్రభాకర్, శనాగొండ శ్రవణ్, శ్రీనివాస్ రెడ్డి,మహంకాళి ప్రవీణ్,కాంగ్రెస్ నాయకులు పార్టీ పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు సోనియాగాంధీ జన్మదిన వేడుకలు

వార్త మిర్రర్ న్యూస్ చౌటుప్పల్ డిసెంబర్ 9 చౌటుప్పల్ పట్టణ కేంద్రంలోని మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో సోనియా గాంధీ జన్మదినవేడుకలునుఘనంగా నిర్వహించిన కాంగ్రెస్ పార్టీ నాయకులు, ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ చైర్మన్ వెన్ రెడ్డి రాజు కేక్ కట్ చేసి స్వీట్లు పంపిణీ చేసినారు. సోనియా గాంధీ 77వ జన్మదిన%శీ%.కాంగ్రెస్ పార్టీ మండల సీనియర్ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ ఇచ్చిన సోనియమ్మ పుట్టినరోజు కార్యక్రమం జరుపుకోవడం చాలా సంతోషకరమైన విషయం అన్నారు, అలాగే తెలుగు తల్లికి గౌరవ వందనం ఎలా చేస్తామో అదేవిధంగా నాలుగు కోట్ల మంది ప్రజల ఆకాంక్షను నెరవేర్చిన సోనియమ్మ. గౌరవించుకోవడం మనందరి బాధ్యత అన్నారు. అలాగే దేశం కోసం ప్రాణాలర్పించిన కుటుంబం గాంధీ కుటుంబం అన్నారు, భారతదేశానికి రెండుసార్లు ప్రధానమంత్రి అయ్యే అవకాశం వచ్చిన రాహుల్ గాంధీ కాంగ్రెస్ పార్టీకి నేను ఒక కార్యకర్తల పని చేస్తానే తప్ప పదవి ఆశించను అన్నారు, అందుకు నిదర్శనం మన్మోహన్ సింగ్ ప్రధానమంత్రి ఇవ్వటం. రేవంత్ రెడ్డి ప్రమాణ స్వీకారం లో తెలంగాణ కోసం ప్రాణాలర్పించిన అమరవీరుల కుటుంబాలను స్పెషల్ గ్యాలరీలు కూర్చోబెట్టి. గౌరవించడం చాలా గొప్ప విషయం అన్నారు రెండు సార్లు తెలంగాణ ముఖ్యమంత్రి చేసిన కేసీఆర్ ఏ రోజున కూడా తెలంగాణ కోసం ప్రాణాలర్పించిన అమరవీరుల కుటుంబాలకు గౌరవించని దాఖలాలు లేవన్నారు. 125 ఏళ్ల చరిత్ర గల కాంగ్రెస్ పార్టీకి అధ్యక్ష పదవికి ఎక్కువ కాలం పని చేసిన ఘనత ఒక సోనియమ్మకి దక్కింది అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఆకుల ఇంద్రాసేనా రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు బోయ దేవేందర్, మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సుర్వి నరసింహ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఉబ్బు వెంకటయ్య,మొగుదాల రమేష్ గౌడ్, కౌన్సిలర్ కొయ్యడ సైదులు, కాసర్ల శ్రీనివాస్ రెడ్డి, కామిషెట్టి భాస్కర్, పల్సం సత్యం తదితర సీనియర్ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు..



## శ్రీ లక్ష్మీనరసింహస్వామి వారి 4వ వార్షిక బ్రహ్మోత్సవాలు విజయవంతం చేద్దాం రాచప్ప సమితి ప్రధాన కార్యదర్శి సూరపల్లి వెంకటేష్

యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధియాదాద్రి భువనగిరి జిల్లా సంస్థాన్ నారాయణపురం మండలం తుంబాయి తండా గ్రామం రాచకొండలో ని (చారిత్రక భూపతి గుడి) శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానంలో నాల్గవ వార్షిక బ్రహ్మోత్సవాలలో స్వామివారి కల్యాణ మహోత్సవం శ్రీ శ్రీ విద్యా శంకర భారతి స్వామి పుష్పగిరి పీఠాధిపతి ఆధీనంలో నిర్వహిస్తున్న ఈ కార్యక్రమానికి యాదాద్రి భువనగిరి జిల్లా రంగారెడ్డి జిల్లా నల్లగొండ జిల్లా భాగ్యనగరం నుంచి భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొని దర్శించి స్వామి వారి కృపకు పాత్రులు కాగలరని తెలిపారు రాచప్ప సమితి ప్రధాన కార్యదర్శి సూరపల్లి వెంకటేష్



## నూతన వధూవరులను ఆశీర్వదించిన రైతు హక్కుల సాధన సమితి

వలిగొండ వార్త మిర్రర్ డిసెంబర్ 9యాదాద్రి భువనగిరి జిల్లా రైతు హక్కుల సాధన సమితి మహిళా జిల్లా అధ్యక్షురాలు కంది చంద్రకళ,వెంకట్ రాంరెడ్డిల కుమారుడు అనిల్ కుమార్ రెడ్డి, శ్వేత ల వివాహం భువనగిరిలోని సాయి కన్వెన్షన్ హాల్లో ఘనంగా జరిగింది,ఈ వివాహానికి రైతు హక్కుల సాధన సమితి వలిగొండ మండల కమిటీ సభ్యులంతా హాజరై ఈ నూతన వధూవరులను నిండు నూరేళ్లు సుఖశాంతులతో వర్ధిల్లాలని ఆశీర్వదించారు,ఈ కార్యక్రమంలో రైతు హక్కుల సాధన సమితి వలిగొండ మండల అధ్యక్షులు పైల్ల మల్లారెడ్డి,సాంస్కృతిక సంఘం రాష్ట్ర కన్వీనర్ వాకిటి రామ్ రెడ్డి, మండల మహిళా విభాగం అధ్యక్షురాలు వరకంతం మమత, పులిగిల్ల గ్రామ శాఖ అధ్యక్షులు కటిక శ్రీనివాస్,కార్యదర్శి బంధారపు నరేష్, కొమ్మిడి కృష్ణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## ఆకుపచ్చ శివలింగం ఉండడం ఎంతో అదృష్టం

శంకర్‌పల్లి: డిసెంబర్ 09: (వార్త మిర్రర్ న్యూస్ ): శంకర్‌పల్లి మండల పరిధిలోని చందిప్ప గ్రామంలో ఆకుపచ్చ మరకత శివలింగం ఉండడం ఎంతో అదృష్టం అని పట్టణానికి చెందిన శ్రీ వివేకానంద హై స్కూల్ పూర్వపు విద్యార్థులు అన్నారు. ఈ సందర్భంగా కార్తీక మాస శనివారం ఆడపడుచులంతా స్వామి సన్నిధిలో ఆలయ ప్రధాన పూజారి సాయి శివ ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలు, అభిషేకాలు చేసి, స్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ ఆవరణలో ఉసిరి, పిండి దీపాలు వెలిగించారు. మహిళలు మాట్లాడుతూ చాళుక్య రాజులు వెయ్యిల క్రితం ఈ ఆలయంలో స్థాపించిన మహిమగల మరకత శివలింగాన్ని దర్శించుకోవడం పూర్వజన్మ సుకృతం అని అన్నారు. భక్తులకు హైదరాబాద్ కి చెందిన ప్రముఖ వ్యాపారస్తుడు దొంత ప్రియతమ్ బాబు, సబితా భరణి యశ్ వర్ధన్ అన్నదానం ఏర్పాటు చేశారు. స్వామివారిని దర్శించుకున్న వారిలో శ్రీలత, గాయత్రి, స్రవంతి, స్వాతి, సంధ్య, శ్రీలక్ష్మి, శిల్ప, అర్చన, త్రివేణి ఉన్నారు. ఆలయ కమిటీ చైర్మన్ సదానందం గౌడ్ అన్నదాతలకు స్వామివారి చిత్రపటాన్ని బహుకరించారు.



## సోనియా గాంధీ జన్మదినాన్ని ఆనందోత్సవంలో జరుపుకున్న కాంగ్రెస్ శ్రేణులు

మిర్యాలగూడ, డిసెంబర్ 9:-( వార్త మిర్రర్) ఎఐసిసి మాజి అధ్యక్షురాలు సోనియా గాంధీ జన్మదినం సందర్భంగా శనివారం కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షుడు నూకల వేణుగోపాల్ రెడ్డి ఆధ్వర్యంలో స్థానిక ఇందిరమ్మ కాలనీలో కేక్ కట్ చేసి సోనియా గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా నూకల వేణుగోపాల్రెడ్డి మాట్లాడుతూ కేవలం రాజీవ్ గాంధీకి భార్యగా మాత్రమే మన దేశ ప్రజలకు తెలుసునని రాజీవ్ మరణం తర్వాత మారిన రాజకీయ పరిస్థితుల వలన సోనియా గాంధీ కాంగ్రెస్ పార్టీ పగ్గాలను చేపట్టి భారతదేశ రాజకీయాలలోకి రాక తప్పలేదు బిజెపి లాంటి మతతత్వ పార్టీలు సోనియాగాంధీ విదేశీ మహిళగా ఆమెను అవమానపరిచిన నేపథ్యంలో ఆమె ప్రధానమంత్రి పదవిని సునాయాసంగా వదిలి త్యాగం చేసి క్రియాశీలక రాజకీయాల్లో కొనసాగారు. అప్పుడున్న పరిస్థితులకు అనుగుణంగా సంకీర్ణ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసి శరవేగంగా మారుతున్న రాజకీయాలను అర్థం చేసుకొని ఆమె క్రియాశీలక పాత్రను పోషించి యూపీఏని స్థాపించి యూపీఏ చైర్మన్గా దేశాన్ని అభివృద్ధి పథంలోకి తీసుకొని వెళ్లి ఆర్థికవేత్త మన్మోహన్ సింగ్ ని ప్రధానమంత్రిని చేసి వారికి దశ దిశా నిర్దేశం చేస్తూ దేశ ఆర్థిక వ్యవస్థను చక్కదిద్ది భారతదేశాన్ని ఆర్థిక మాంద్యం నుండి కాపాడి ప్రపంచంలోనే భారతదేశం ఐదో ఆర్థిక శక్తిగా ఎదగటానికి మన్మోహన్ సింగ్ పాలనాదక్షత సోనియాగాంధీ ముందుచూపు ఎంత దోహదం చేశాయని, 2009 కాలంలో అమెరికా లాంటి పెద్ద పెద్ద దేశాలు ఆర్థిక మంద్యంలో చిక్కుకోగా దేశం మాత్రం సురక్షితంగా ఉందని డాక్టర్ అబ్దుల్ కలాం రాష్ట్రపతిగా ఉన్నప్పుడు 123 అణు ఒప్పందాన్ని తీసుకొస్తే బిజెపి, యూపీఏ భాగస్వామ్య పార్టీలైన వామపక్షాలు వ్యతిరేకించిన ఆ ఒప్పందం జరగడంలో సోనియా కీలకపాత్రను పోషించి భారతదేశాన్ని అణు శక్తి రంగంలో కీలకంగా నిలబెట్టిన ఘనత సోనియా గాంధీదని అదేవిధంగా తెలంగాణ సాధన విషయంలో ఆమె తన జన్మదినం రోజు ప్రకటించిన ప్రత్యేక తెలంగాణ హామీని నెరవేర్చి ఆమె మాట నిలబెట్టుకోవడం గొప్పతనానికి నిదర్శనమని తల్లి సోనియా గాంధీకి ఆమె జన్మదినం రోజున తెలంగాణలో కాంగ్రెస్ పార్టీకి అధికారం ఇచ్చి ఆమెకు ఒక గిఫ్ట్ ఇచ్చామని అందుకు మేమంతా సంతోషిస్తున్నామని వారన్నారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు పి. రామలింగయ్య, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పోదిల శ్రీనివాస్, తలకొప్పుల సైదులు, మున్సిపల్ కౌన్సిలర్లు దేశిడి శేఖర్రెడ్డి, గంధం రామకృష్ణ, లావూరి రవినాయక్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు షేక్ అజహరుద్దీన్, జిల్లా ఎంపీటీసీల సంఘం ప్రధాన కార్యదర్శి బెజ్జం సాయి, ఎన్ఎస్ యుఐ జిల్లా అధ్యక్షుడు ఎండి. ఆరిఫ్, బసవయ్య, నారాయణ, చాంద్ పాషా, ఉబ్బాపల్లి కాషయ్య, కోడి రెక్క ఇంద్రకుమార్, గోదాల జానకిరామ్రెడ్డి, అంబటి వెంకటకృష్ణ, శరత్ పాల్గొన్నారు.



## ఘనంగా సోనియా గాంధీ 78 వ జన్మదిన వేడుకలు సోనియా గాంధీ చిత్రపటానికి క్షీరాభిషేకం

నడిగూడెం, డిసెంబర్ 9, వార్త మిర్రర్ కాంగ్రెస్ పార్టీ అధినాయకురాలు తెలంగాణ రాష్ట్ర ప్రధాత సోనియాగాంధీ 78వ జన్మదిన వేడుకలను మండల కేంద్రంలోని రామాపురం గ్రామం లో ఘనంగా నిర్వహించారు.గ్రామం లోని గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రనబోతు రామిరెడ్డి ఆధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి మండల పార్టీ అధ్యక్షుడు బూతుకూరి వెంకటరెడ్డి ముఖ్య అధితి గా హాజరై మాట్లాడుతూ... తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియాగాంధీకి కృతజ్ఞతగా తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకొచ్చి సోనియాగాంధీ రుణం తీర్చుకున్నారన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలకు సమాన న్యాయం జరుగుతుందన్నారు.అంతకు ముందు సోనియా గాంధీ చిత్రపటానికి క్షీరాభిషేకం నిర్వహించారు.ఈ కార్యక్రమం లో పార్టీ నాయకులు శ్రీనివాస్ రెడ్డి, నర్సింహారావు, రామిరెడ్డి, వెంకటప్పారెడ్డి, వీరారెడ్డి, గోపి, శేఖర్ రెడ్డి,నవీన్,వంశీ,ఉమరావు తదితరులు పాల్గొన్నారు.



## సోనియా గాంధి, రేవంత్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం

వార్తమిర్రర్, ఇబ్రహీంపట్నం ప్రతినిధి డిసెంబర్ 9రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం విజయం సాధించి రూపొందించిన మేనిఫెస్టోలో భాగంగా ఇబ్రహీంపట్నం మండలం ఉప్పరిగూడ గ్రామంలో ఆరు గ్యారంటీలలో భాగంగా 2 గ్యారెంటీలు అమల్లోకి వచ్చిన నేపథ్యంలో ఒకటి మహిళలకు ఆర్టీసీ బస్సు ఉచిత ప్రయాణం.రెండవది ఆరోగ్యశ్రీ 10 లక్షలు భీమ అమలులోకి వచ్చాయని ఉప్పరిగూడ కాంగ్రెస్ నాయకులు గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. అదేవిధంగా తెలంగాణ ఇచ్చిన శ్రీమతి సోనియాగాంధీ జన్మదిన వేడుకలు పురస్కరించుకొని శుభాకాంక్షలు తెలుపుతూ శనివారం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి చిత్రపటానికి ఉప్పరిగూడ గ్రామపంచాయతీ ఆవరణలో పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో బోసుపల్లి విరేష్ కుమార్, పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, జమ్మిటి ధర్మారెడ్డి, నరాల సురేందర్, మడుపు వెంకటేష్, కొంగర శ్రీకాంత్, నరసింహ్మా, బూడిద రామ్ రెడ్డి,ఎల్లపల్లి రజినీకాంత్, మడుపు సుమన్, సురేష్, ఓరుగంటి రాజు, నాగరాజు, నరాల రాజు, జంగయ్య కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు

## మహాలక్ష్మి పథకం కింద ఆర్టీసీ బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కార్యక్రమంలో ఆలేరు శాసనసభ్యులు బీర్ల అయిలయ్య



యాదాద్రి వార్త మిర్రర్ ప్రతినిధితెలంగాణ రాష్ట్రంలో మహాలక్ష్మి పథకం కింద ఆర్టీసీ బస్సులో మహిళలకు ఉచిత ప్రయాణ సౌకర్యం కల్పించే మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క తో కలిసి ప్రయాణించిన ఆలేరు ఎమ్మెల్యే బీర్ల అయిలయ్య బస్సు ప్రయాణంలో రాష్ట్ర మంత్రులు మహిళ సంక్షేమ శాఖన మంత్రి కొండ సురేఖ గిరిజన సంక్షేమ శాఖ మంత్రి సీతక్క ఆర్టీసీ ఎండి సజ్జనార్ తో కలిసి ప్రయాణం చేశారు



## ఈనెల 11వ తేదీన హుస్నాబాద్ కు పొన్నం ప్రభాకర్ రాక

భీమదేవరపల్లి: వార్త మిర్రర్ ప్రతినిధి 9 డిసెంబర్ భీమదేవరపల్లి: హుస్నాబాద్ నుండి ఎమ్మెల్యేగా గెలుపొంది రాష్ట్ర రవాణా బీసీ శాఖ మంత్రులుగా నియమితులైన పున్నం ప్రభాకర్ ఈనెల 11వ తేదీన తొలిసారిగా హుస్నాబాద్ కి రానున్నారు హైదరాబాదులో ఉదయం ఏడు గంటలకు బయలుదేరి తుర్కపల్లి గజ్వేల్ ప్రజ్ఞాపూర్ సిద్దిపేట మీదుగా మధ్యాహ్నం రెండు గంటలకు బస్వాపూర్ కు చేరుకుంటారు అక్కడ నుండి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు ప్రజల ఘన స్వాగతం పలుకుతారు నుండి ఊరేగింపుగా బయలుదేరి నాలుగు గంటల వరకు అంబేద్కర్ చౌరస్తాకు చేరుకుంటారు అక్కడ నుండి హుస్నాబాద్ ప్రజలకు ఉద్దేశించి పొన్నం ప్రభాకర్ ప్రసంగిస్తారు ఆ తర్వాత హుస్నాబాద్ నియోజకవర్గం కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంకు చేరుకొని ఉన్న ప్రజలకు అందుబాటులో ఉంటానని ప్రభాకర్ అన్నారు



## ఒంటరి మహిళల సమస్యల పరిష్కారం కోసం....

## ప్రభుత్వ సంక్షేమ పథకాలపై ఒంటరి మహిళలకు అవగాహన

సికింద్రాబాద్, వార్త మిర్రర్ డిసెంబర్ 9 ...వితంతువులకే కాకుండా భర్త నుంచి విడిపోయిన అర్హులైన ఒంటరి మహిళలందరికి రూ. 5000 పింఛన్ అందించాలనీ గ్రామ్య రిసోర్స్ సెంటర్ ఫర్ ఉమెన్ సెక్రటరీ, గ్రామ్య రిసోర్స్ సెంటర్ ఫర్ ఉమెన్ కార్యదర్శి డాక్టర్ వి. రుక్మిణి రావు డిమాండ్ చేశారు. ఈ మేరకు శనివారం తార్నాకలో సెయింట్ ఆన్స్ జనరల్ లేట్ హాల్లో యాక్షన్ ఎయిడ్ ఎన్జఓ, గ్రామ్య రిసోర్స్ సెంటర్ ఫర్ ఉమెన్ సంయుక్త ఆధ్వర్యంలో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ స్టేట్ కన్వెన్షన్ ఆన్ సింగిల్ ఉమెన్ సదస్సు ను నిర్వహించారు. దీనికి రెండు తెలుగు రాష్ట్రాల నుంచి 8 స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు, కార్యకర్తలు, ఒంటరి మహిళలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సమాజంలో పలు విధాలుగా వివక్షకు గురవుతున్న ఒంటరి మహిళలకు ఆరోగ్య భద్రత కల్పించాలన్నారు. వారి వారి విద్యార్హతలను బట్టి ప్రత్యేక నైపుణ్య శిక్షణ ఇచ్చేందుకు ఏర్పాట్లు చేయాలనీ కోరారు. ఒంటరి మహిళలందరికీ ఆరోగ్య భద్రత కల్పించాలని, ప్రత్యేక శిక్షణలు ఇచ్చి వారి ఆదాయ అభివృద్ధికి చేయూతనివ్వాలని, భూమి హక్కులు కలిగించే వారికి జీవనోపాధి కలిగించాలని ప్రభుత్వాన్ని కోరారు. అనంతరం ఒంటరి మహిళా సమస్యలు, హక్కులను తెలిపే వాల్పోస్టర్లను ఆవిష్కరించారు. ఒంటిరి మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై గ్రూప్ డిస్కర్షన్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ డా.టి. సుభాషిణి, ప్రాజెక్టు లీడ్ డాక్టర్ ఇర్ఫాన్ ,ప్రోగ్రాం ఆఫీసర్లు డా. వందన, కో..ఆర్డినేటర్స్ సుమలత, సుమతి, మమత తో పాటు ఎఫర్ట్స్,స్వార్డ్, నేలమ్మ సంఘం ప్రతినిధులు హాజరయ్యారు.



## మహాలక్ష్మి పథకం మహిళా సాధికారతకు తోడ్పాటు

మిర్యాలగూడ, డిసెంబర్ 9:- ( వార్త మిర్రర్)యియియియి- రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి 6 గ్యారంటీలలో భాగంగా మహాలక్ష్మి పథకం మహిళలకు ఉచిత బస్సు ప్రయాణాన్ని ప్రారంభించినందుకు శనివారం స్థానిక ఆర్టీసి బస్సు స్టేషన్లో కాంగ్రెస్ మహిళా కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు సిఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషకం చేశారు. ఆర్టీసీ బస్సులలో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యంతో మహిళల సాధికారతకు తోడ్పడుతుందని, ముఖ్యంగా పేద మహిళలకు, విద్యార్థినులకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణంతో ఎంతో మేలు జరుగుతుందని, ఈ మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ప్రాధాన్యత ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పొదిల శ్రీనివాస్ తమ్మడబోయిన అర్జున్, మహిళా కౌన్సిలర్లు కొమ్మన నాగలక్ష్మి పందిరి అనిత, చల్లా నాగమ్మ, గుంజ చంద్రకళ శ్రీనివాస్, మైనార్టీ నాయకులు ఎండి.గౌస్, దుర్గా రెడ్డి, శకుంతలరెడ్డి పాల్గొన్నారు



## లాలాపేట్ శ్రీ లక్ష్మీ గణపతి సాయి అయ్యప్ప స్వామి దేవాలయం లో అయ్యప్ప స్వాముల కోసం నిత్య అన్న ప్రసాద వితరణ

సికింద్రాబాద్,వార్తా మిర్రర్ డిసెంబర్ 9 ..అయ్యప్ప స్వామిని పూజించడం ద్వారా జీవితంలో అన్ని శుభాలే కల్గుతాయని శ్రీ లక్ష్మీ గణపతి సాయి అయ్యప్ప దేవాలయం చైర్మన్ బాల్ రాజు గుప్త, ఆలయ కమిటీ ప్రతినిధులు ఎల్ఎల్ బీ శ్రీనివాస్ గౌడ్ లు పేర్కొన్నారు. లాలాపేటలో అయ్యప్ప స్వాములకు లక్కీ ట్రేడర్స్ యజమాని విట్టి జగన్ రెడ్డి,శంకర్ రెడ్డి బ్రదర్స్ ఆధ్వర్యంలో 41 రోజుల పాటు ఏర్పాటు చేసిన నిత్యాన్నదాన కార్యక్రమంలో వారు పాల్గొన్నారు. అయ్యప్ప స్వాములతో కలసి భోజనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిత్యాన్నదాన కార్యక్రమాన్ని అయ్యప్ప భక్తులు ఉపయోగించుకోవాలనీ కోరారు. భక్తిభావంతో మానసిక ప్రశాంతత లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో అయ్యప్ప భక్తులు వెంకటేష్, రమేష్ ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



## విద్యుత్ కోతలతో , దోమల బాధలతో ఇబ్బందులు పడుతున్న ప్రజలు

మిర్యాలగూడ, డిసెంబర్ 9:-( వార్త మిర్రర్ )యియియియి- మిర్యాలగూడ పట్టణంలో రెండు రోజులుగా విద్యుత్ సరఫరా సక్రమంగా లేక పట్టణ, గ్రామీణ ప్రజలు తీవ్ర ఇబ్బందులను ఎదుర్కొంటున్నారు. శనివారం కొన్ని ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా పోయిందని వినియోగదారులు గగ్గోలు పెడుతున్నారు. ఎఫ్సిఐ సబ్ స్టేషన్ లో కొత్త బ్రేకర్ పెడుతున్నందు వల్ల హనుమాన్ పేట, అశోక్ నగర్, రెడ్డి కాలనీ, కొంత వీటీపాలెం, సాగర్ రోడ్ ఇండస్ట్రీ లకు, మిర్యాలగూడ పట్టణం ఎఫ్సిఐ సబ్ స్టేషన్లో కొత్త బ్రేకర్ పెడుతున్నందున ఇండస్ట్రియల్ ఏరియా 1, 2, చింతపల్లి ఫీడర్, సీతారాంపురం, రవీందర్ నగర్, నందిపాడు, వీటి పాలెం, బంగారుగడ్డ, రామచంద్ర గూడెం, చౌదరి కాలనీ, ఏడుకోట్ల తండాలలో గంటల కొద్దీ విద్యుత్ సరఫరాకు అంతరాయం ఏర్పడంతో ప్రజలు ప్రశ్నిస్తుండటంతో ఏడిఈ కొడిరెక్క కిరణ్ కుమార్ సముదాయిస్తు వచ్చారు. మొత్తం మీద ఇలా విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుండటంతో కాంగ్రెస్ ప్రభుత్వం వల్ల అంటు ప్రత్యర్థులు ప్రచారం చేస్తున్నారు. తమ ప్రాంతంలో కరెంటు లేదని విద్యుత్తు అధికారులకు ఫోన్లు చేసిన అర్ధగంటలో వస్తుందని సమాచారం తప్ప, సమస్య తీర్చక గంటల కొలది విద్యుత్తు అంతరాయం కలుగుతుంది.



## తెలంగాణ అభివృద్ధి ప్రధాత

## సోనియాగాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన

## కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు పైడాకుల అశోక్

ములుగు,డిసెంబర్,9,( వార్త మిర్రర్ ):తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకటించి అభివృద్ధి పథంలో నడిపించనున్న అభివృద్ధి ప్రదాత సోనియా గాంధీ అని కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షుడు పైడాకుల అశోక్ అన్నారు ఈ మేరకు జిల్లా కేంద్రంలోని గాంధీ చౌక్ వద్ద సోనియా గాంధీ జన్మదిన వేడుకలను ఘనంగా నిర్వహించారు. అనంతరం కేక్ కట్ చేసి శు భాకాంక్షలు తెలిపారు ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు అశోక్ మాట్లాడుతూ అనుకున్న విధంగానే తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి సోనియాగాంధీ ప్రత్యేక చొరవ తీసుకుందని అన్నారు ముఖ్యంగా ఆరు గ్యారెంటీ పథకాలను ప్రకటించి ప్రజల్లో ఉత్సాహాన్ని నింపారని అన్నారు ఏఐసీసీ నేత రాహుల్ గాంధీ పాదయాత్ర ద్వారా ప్రజల్లో మరింత ఊపును తీసుకొచ్చారని అన్నారు రేవంత్ రెడ్డి సమక్షంలో తెలంగాణ మరింత అభివృద్ధి చెందడం ఖాయమని అన్నారు మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం రాజు ఆరోగ్యశ్రీ కింద పది లక్షల ఉచిత వైద్య సహాయం పై సంతకం చేయడం హర్షాత్రేకరణం అన్నారు. రాబోయే రోజులలో తెలంగాణ లో కాంగ్రెస్ ప్రభుత్వం పాగా వేయడం ఖాయమన్నారు .ఈ మేరకు పార్టీ కార్యకర్తలు ఆయా సంఘాల అధ్యక్షులు ప్రధాన నాయకులతో కలిసి సంబరాలు జరుపుకున్నారు. కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు గొల్లపల్లి రాజేందర్ గౌడ్ యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బానోతు రవిచందర్ బీసీ సెల్ జిల్లా అధ్యక్షుడు వంగ రవి యాదవ్ మండల అధ్యక్షుడు చాంద్ పాషా, ములుగు పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చింతనిపుల బిక్షపతి, ఎంపీటీసీ మావురపు తిరుపతిరెడ్డి షకీల్ పాషా కాసిం దేవి పేట సర్పంచ్ అహ్మద్ పాషా, నాయకులు పల్లె జయపాల్ రెడ్డి నేటి శ్యామ్ గందే శ్రీను వర్కింగ్ ప్రెసిడెంట్ నల్లెళ్ళ భరత్ అశోక్ ఇమ్మడి రాజు పవడాల ఓం ప్రకాష్ బొంతల వేణు తదితరులు పాల్గొన్నారు.



## పులిగిల్లలో ఘనంగా సోనియాగాంధీ 77వ జన్మదిన వేడుకలు

వలిగొండ వార్త మిర్రర్ డిసెంబర్ 9పదవుల కోసం ఆరాట పడే నేటి సమాజంలో రెండు సార్లు ప్రధాని పదవినే తిరస్కరించిన గొప్పత్యాగమూర్తి,తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన మాజీ ఏఐసీసీ అధ్యక్షురాలు సోనియా గాంధీ 77వ జన్మదిన వేడుకల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం రోజున కేక్ కట్ చేసి, మిఠాయిలు పంపిణీ చేసి చేశారు,ఈ సందర్భంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూప్రజల అకాంక్షను నెరవేర్చడానికి ఆత్మబలిదానాలను ఆపేందుకు,ఆనాడు కాంగ్రెస్ పార్టీకి నష్టం కలిగినప్పటికీ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన దేవత సోనియా అనికొనియాడారు,అఖిల భారత కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు సోనియాగాంధీకి తెలంగాణ రాష్ట్రంతో విడదీయరాని అనుబంధం ఉందని గుర్తు చేశారు,యూపీఏ అధికారంలో ఉన్న కాలంలో చైర్‌పర్సన్‌గా చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్నారని పేర్కొన్నారు,గ్రామీణ పేద ప్రజలకు ఉపాధి అందించాలనే జాతీయ ఉపాధిహామీ పథకం, ఆకలి చావుల నివారణకు ఆహార భద్రతా చట్టం,ప్రజలకు ప్రభుత్వాల మధ్య పారదర్శకత, జవాబుదారీతనం కోసం సమాచారహక్కు చట్టం తీసుకువచ్చారని వివరించారు సమాజంలోని ప్రతి పేదవారికి చదువు అందించాలని విద్యాహక్కు చట్టాలతో పాటు,మరెన్నో చారిత్రాత్మక చట్టాలను చేయడంలో సోనియమ్మ పాత్ర ఉందన్నారు,ఆమె చలువతోనే తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్నారు,ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు నక్కల మల్లారెడ్డి, అఫ్జల్ మహమ్మద్, బోడ బిక్షపతి,మెరుగు కృష్ణ,బందారపు నరేష్,పైళ్ళసురేందర్ రెడ్డి,ఎలగందుల రామ లచ్చయ్య,గంగాపురం బాలరాజు,ఎలగందుల సత్యనారాయణ,సిల్వేరు మహేష్, మారబోయిన సత్యనారాయణ, బాలకృష్ణ,శ్రీను పాల్గొన్నారు.

## అస్వస్థతో ప్రమాణ స్వీకారం చేయని మిర్యాలగూడ ఎమ్మెల్యే బిఎల్ఆర్



మిర్యాలగూడ, డిసెంబర్ 9:-( వార్త మిర్రర్) అస్వస్థ, మాతృమూర్తి ఖర్మ కాండలున్న కారణంగా మిర్యాలగూడ ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి బిఎల్అర్ ప్రమాణ స్వీకారం చేయ లేక పోయారని తెలిసింది. తాను గత కొద్దీ రోజులుగా వైరల్ జ్వరంతో బాధపడుతున్న అని గెలుపు అనంతరం ఎవరిని కలువ లేక పోయానని క్షమించాలని సోషల్ మీడియాలో సందేశం పెట్టారు. కోలుకుని ఈ నెల 16న అందర్నీ కలుస్తానని పేర్కొన్నారు. అన్యథా భావించకండని పేర్కొన్నారు.



## ఘనంగా సోనియాగాంధీ జన్మదినం వేడుకలు

చింతపల్లి, వార్త మిర్రర్ డిసెంబర్ 9 తెలంగాణ ప్రదాత ఏఐసీసీ అగ్రనేత సోనియా గాంధీ జన్మదినం సందర్భంగా దేవరకొండ నియోజకవర్గం చింతపల్లి మండలంలోని కాంగ్రెస్ నాయకులు చింతపల్లి అంబేద్కర్ చౌరస్తా వద్ద అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసిన అనంతరం సోనియాగాంధీ 78 వ జన్మదినం సందర్భంగా చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించడం జరిగింది. అనంతరం బాణాసంచా పేల్చి కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి తన అభిమానాన్ని చాటుకున్నారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు అంగిరేకుల నాగభూషణం మాట్లాడుతూ ప్రతిపక్షాలను, మిత్రపక్షాలను ఒప్పించి తెలంగాణ అమరుల త్యాగాన్ని బలిదానాల్ని చూసి శ్రీమతి సోనియా గాంధీ తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకు కృషి చేశారని, సోనియాగాంధీకి తెలంగాణ సమాజం రుణపడి ఉందని, మొన్న జరిగిన ఎన్నికలలో తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ జెండా ఎగరవేసి సోనియాగాంధీకి తెలంగాణలో అధికారాన్ని బహుమతిగా అందజేసారని హర్షం చేశారు. కాంగ్రెస్ పాలనలో తెలంగాణ మరింత అభివృద్ధి జరుగుతుందని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సదానందం, ఉపసర్పంచ్ సలీం, పిఎసిఎస్ చైర్మన్ లింగంపల్లి వెంకటయ్య, కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు గోవింద్ రవికుమార్, కొండూరు పవన్, కాసారపు శీను, ఎలిమినేటి నరసింహ్మా, దాసరి శ్రీనివాస్ యాదవ్, రవీందర్ గౌడ్, గూడెల్లి వెంకటయ్య, ఎల్లంకి వెంకటయ్య, కొప్పుల శీను,ఎర్ర కిరణ్, వివిధ గ్రామాలకు చెందిన గ్రామ శాఖ అధ్యక్షులు, సీనియర్ నాయకులు, సర్పంచులు, యూత్ కాంగ్రెస్ సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నేడు మంత్రి పొంగులేటి జిల్లాకు రాక

## అమాత్య హెూదాలో తొలిసారి

## డిప్యూటీ సీఎం భట్టి మరో మంత్రి తుమ్మలతో కలిసి పర్యటన



ఖమ్మం/ డిసెంబర్,9 (వార్త మిర్రర్ )రాష్ట్ర రెవెన్యూ గృహ నిర్మాణ సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆదివారం ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పర్యటించనున్నారు. మంత్రి హెూదాలో తొలిసారి ఉమ్మడి జిల్లా పర్యటనకు వస్తున్నారు. డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి రానున్నారు.జిల్లా సరిహద్దు కూసుమంచి మండలం నాయకన్ గూడెం వద్ద కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పొంగులేటి అభిమానులు అధిక సంఖ్యలో తరలివచ్చి ఘన స్వాగతం పలికేందుకు ఏర్పాట్లు చేశారు.ఈ ముగ్గురితో పాటు ఉభయజిల్లాల కాంగ్రెస్ ఎంఎల్ఏలు కూడా వెంట ఉండనున్నారు.ఈ సందర్భంగా ఖమ్మం కొత్తగూడెం భద్రాచలం నియోజక వర్గాల్లో వీరి పర్యటన కొనసాగుతుంది.ఈ పర్యటనను విజయవంతం చేయాలని పొంగులేటి క్యాంప్ కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డి ఓ ప్రకటనలో కాంగ్రెస్ పార్టీ నాయకులను కార్యకర్తలను అభిమానులను కోరారు.



## నసర్లపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో

## ఘనంగా సోనియాగాంధీ జన్మదిన వేడుకలు

## నసర్లపల్లి కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు దాసరి రాజు

చింతపల్లి,వార్తమిర్రర్ డిసెంబర్ 9 ప్రధాని పదవినే తిరస్కరించిన గొప్పత్యాగమూర్తి,తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన మాజీ ఏఐసీసీ అధ్యక్షురాలు సోనియా గాంధీ 78వ జన్మదిన వేడుకల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో శనివారం చింతపల్లి మండలం నసర్లపల్లి కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడు దాసరి రాజు ఆధ్వర్యంలో సోనియా గాంధీ జన్మదిన వేడుకల సందర్భంగా సోనియా గాంధీ చిత్రపటానికి పాలాభిషేకం చేసి, బాణాసంచా కాల్చి కేక్ కట్ చేసి, మిఠాయిలు పంపిణీ చేయడం జరిగింది.ఈ సందర్భంగా దాసరి రాజు మాట్లాడుతూప్రజల అకాంక్షను నెరవేర్చడానికి ఆత్మబలిదానాలను ఆపేందుకు,ఆనాడు కాంగ్రెస్ పార్టీకి నష్టం కలిగినప్పటికీ తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన దేవత సోనియా అనికొనియాడారు. అఖిల భారత కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు సోనియాగాంధీకి తెలంగాణ రాష్ట్రంతో విడదీయరాని అనుబంధం ఉందని గుర్తు చేశారు,యూపీఏ అధికారంలో ఉన్న కాలంలో చైర్‌పర్సన్‌గా చారిత్రాత్మక నిర్ణయాలు తీసుకున్నారని పేర్కొన్నారు.గ్రామీణ పేద ప్రజలకు ఉపాధి అందించాలనే జాతీయ ఉపాధిహామీ పథకం, ఆకలి చావుల నివారణకు ఆహార భద్రతా చట్టం,ప్రజలకు ప్రభుత్వాల మధ్య పారదర్శకత, జవాబుదారీతనం కోసం సమాచారహక్కు చట్టం తీసుకువచ్చారని వివరించారు. సమాజంలోని ప్రతి పేదవారికి చదువు అందించాలని విద్యాహక్కు చట్టాలతో పాటు,మరెన్నో చారిత్రాత్మక చట్టాలను చేయడంలో సోనియమ్మ పాత్ర ఉందన్నారు.ఆమె చలువతోనే తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందన్నారు. 6 గ్యారంటీలో రెండు గ్యారెంటీలు శనివారం అమలు చేశారని హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో నసర్లపల్లి గ్రామ శాఖ అధ్యక్షుడు దాసరి రాజు, ఉపాధ్యక్షుడు నల్ల వెంకటయ్య, కాటెమోని శ్రీశైలం, గువ్వల శ్రీనివాస్ రెడ్డి, బిక్కని రాణెమ్మ, నల్ల రవీందర్ రెడ్డి, బిక్కని సాయి, నల్ల సైదులు, నల్ల కాశయ్య,వొలబోతు కాశయ్య, జల్లెల లచ్చయ్య, షేక్ ఇమామ్,షేక్ గౌస్, నల్లగిరి, నల్ల వెంకటయ్య, పల్లె మొగులాన్, నారిమళ్ల భూపాల్,నక్క శివ, ఆమంచ రఘు, వోలవోతు యాదగిరి, వొలబోతు చిన్నయ్య, శెట్టిపల్లి రాములు, మలగం నారయ్య, పుల్కరం పెద్ద పెద్దయ్య, నీలం వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు ఉచిత ప్రయాణం

## ప్రారంభించిన ఇబ్రహీంపట్నం డిపో మేనేజర్ వెంకట నరసప్ప




వార్తమిర్రర్, ఇబ్రహీంపట్నం ప్రతినిధి డిసెంబర్ 9 రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన మహాలక్ష్మి పథకం కింద మహిళలుకు ఉచిత ప్రయాణం శనివారం లాంఛనంగా ఇబ్రహీంపట్నం బస్ స్టాప్ నుండి డిపో మేనేజర్ వెంకట నరసప్ప శనివారం ప్రారంభించడం జరిగింది.ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం విజయం సాధించిన అనంతరం రెండు గ్యారెంటీ పథకాలను అమలు చేశారని అందులో భాగంగా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం శనివారం ప్రారంభించారని సంతోషం వ్యక్తం చేసారు.ఇంత మంచి కార్యక్రమం చేపట్టిన సీఎం రేవంత్ రెడ్డికి మహిళలు తెలిపారు.



## ఆలేరు ఎస్సీ కాలనీ 10వ వార్డు లో తెలంగాణ ప్రదాత సోనియా గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించిన కాంగ్రెస్ కార్యకర్తలు

ఆలేరు వార్త మిర్రర్ డిసెంబర్ 09:ఆలేరు మండలంలో ని ఎస్సీ కాలనీలో శనివారం రోజున కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు సోనియా గాంధీ 78 వ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి తమ అభిమానాన్ని చాటుకున్నారు. అనంతరం బాణాసంచా పేల్చి ఘనంగా వేడుకలు నిర్వహించారు. అనంతరం సోనియాగాంధీ జన్మదిన సందర్భంగా కాంగ్రెస్ ప్రభుత్వం చేపట్టిన 6 గ్యారంటీలో నుండి ఈరోజు నుండి మహిళలకు బస్సులో ఉచిత ప్రయాణం మరియు 10 లక్షల ఆరోగ్యశ్రీ ఈరోజు నుండి ఈ రెండు గ్యా గ్యారంటీలను మొదలుపెట్టడం జరిగింది అని సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సుక్క సుధాకర్, సుక్క కృష్ణ, సంగి రాజు, గుండే నాగరాజు, కొనపురము కరుణాకర్, గుడేపు ఉదేయి, కొనపురము అజేయి, సిరిపురం రాజయ్య, తుటి కృష్ణ, కొనపురము నాగరాజు మరియు ప్రజలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.



## దేవరకొండ లో ఘనంగా సోనియా గాంధీ పుట్టినరోజు వేడుకలు

దేవరకొండ డిసెంబర్ 09 వార్త మిర్రర్ :సోనియా పుట్టిన రోజు నాడే తెలంగాణ ప్రత్యేక రాష్ట్రం ప్రకటన వచ్చిందని, ఆమె తెలంగాణ ప్రజలకు ఇచ్చిన మాట ప్రకారం ప్రత్యేక రాష్ట్రాన్ని ఇచ్చారని దేవరకొండ మున్సిపల్ చైర్మన్ అల్లంపల్లి నరసింహ అన్నారు. కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకురాలు సోనియా గాంధీ పుట్టిన రోజు సందర్భంగా దేవరకొండ పట్టణంలో స్థానిక బస్టాండ్ సెంటర్లో దేవరకొండ కాంగ్రెస్ పార్టీ నాయకులు సోనియాగాంధీ పుట్టినరోజు సందర్భంగా ఏర్పాటు చేసిన కేకును కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం దేవరకొండ పట్టణంలోని వృద్ధాశ్రమంలో వృద్ధులకు పాలు, బ్రెడ్డు,పండ్లను వృద్ధులకు అందజేశారు. అనంతరం దేవరకొండ మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ తెలంగాణ తల్లి సోనియా గాంధీ పుట్టిన రోజు వేడుకలు కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వంలో జరుపుకోవడం గొప్ప శుభదినం అని తెలంగాణ ప్రజలు కాంగ్రెస్ పార్టీని గెలిపించి తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన సోనియాగాంధీకి పుట్టినరోజు బహుమతిగా ఇచ్చారని ఆయన అన్నారు.ఎందరో కార్యకర్తల త్యాగం, కష్టంతోనే తెలంగాణ సాధించుకున్నామని..ఈరోజు అధికారంలో నిలబడ్డామని ఆయన పేర్కొన్నారు. తెలంగాణ తల్లి ఎలా ఉంటుందో మనకు తెలియదు..డిసెంబర్ 7న ఎల్బీ స్టేడియానికి వచ్చిన సోనియా గాంధీ రూపంలో తెలంగాణ తల్లిని చూశామంటూ ఆయన వివరించారు. దేవరకొండ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే బాలునాయక్ ఆధ్వర్యంలో దేవరకొండ నియోజకవర్గం పూర్తిస్థాయిలో అభివృద్ధి చెందుతుందని ఆయన అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరుగారండి పథకాలు దేవరకొండ నియోజకవర్గం లో అమరుపరుస్తామని ఆయన తెలియజేశారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ ఎంపీపీ నల్లగాసు జాన్ యాదవ్, మాజీ మున్సిపల్ చైర్మన్ దేవేందర్ నాయక్, దేవరకొండ కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు లోకసాని శ్రీధర్ రెడ్డి, దేవరకొండ పట్టణ అధ్యక్షులు ఎండి యూనిస్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పున్న వెంకటేష్, సిరందాసు కృష్ణయ్య, తిప్పర్తి రుక్మా రెడ్డి, పట్టణ వార్డు సభ్యులు, పీఏసీఎస్ చైర్మన్ వేణుధర్ రెడ్డి, కొర్ర రామ్ సింగ్, ముక్కమాల వెంకటయ్య, నేరేడు గోమ్ము మండల పార్టీ అధ్యక్షుడు కృష్ణయ్య,టీపీసీసీ సోషల్ మీడియా నియోజకవర్గ కోఆర్డినేటర్ నర్రా బాలు, నేనావత్ కుమార్ నాయక్, నల్లగాసు విజయ్ కుమార్, కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు సర్పంచులు పాల్గొన్నారు.



## తెలంగాణ మహిళలు ఉచిత బస్సు ను సద్వినియోగం చేసుకోవాలి

## మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం

దేవరకొండ డిసెంబర్ 09 వార్త మిర్రర్ :::::తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా మహిళలను ఉచితంగా బస్సుల్లో ప్రయాణింప చేయడానికి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీసుకున్న మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం చేస్తూ కాంగ్రెస్ ప్రభుత్వం లోని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నారని అన్నారు. తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వం అధికారికంగా శనివారం మహిళలకు ఉచితంగా బస్సుల్లో ప్రయాణింపజేసే కార్యక్రమాన్ని దేవరకొండ ఆర్టీసీ డిపోలో ఏర్పాటుచేసిన ఉచిత మహిళ బస్సు ప్రయాణ కార్యక్రమాన్ని డిపో మేనేజర్ రాజు ప్రేమ్ కుమార్ కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రతినిధులు ప్రయాణికులతో కలిసితో ఆమె రిబ్బన కట్ చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇచ్చిన మాటను నిలబెట్టుకునే ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని ఆమె తెలిపారు. తెలంగాణలో దొరల గడిల పాలనకు చరమగీతం పాడి ప్రజా ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన ఘనత రేవంత్ రెడ్డికే దక్కిందని ఆమె తెలిపారు. వీటితోపాటు రాజీవ్ ఆరోగ్యశ్రీ కింద వైద్యసహానికి 10 లక్షల రూపాయలు ఆరోగ్య తెలంగాణ వైపు అడుగులు పడుతున్నాయని ఆమె తెలిపారు. పేదవారికి ఉచితంగా కార్పొరేట్ వైద్యం అందుబాటులో తీసుకొచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అని ఆమె పేర్కొన్నారు. ఈ సందర్భంగా బస్టాండ్ నుండి నల్గొండ హైదరాబాదు ప్రాంతాలకు ఎక్స్ప్రెస్ ఆర్డినరీ బస్సులను ఏర్పాటు చేశారు. అత్యధికంగా మహిళలు బస్సుల్లో ప్రయాణించారు. తెలంగాణ మహిళలు ఉచిత బస్సు ప్రయాణాన్ని సద్వినియోగం చేసుకోవాలని బస్సుల్లో ప్రయాణించే మహిళలు ఆధార్ కార్డు చూపించాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో దేవరకొండ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎండి యునుస్ , కాంగ్రెస్ పార్టీ నాయకులు కొండ్ర శ్రీశైలం యాదవ్,పట్టణ మాజీ సర్పంచ్ పున్న వెంకటేశ్వర్లు దేవరకొండ మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నరసింహ ,ఎంపీపీ నల్ల గాసు జాన్ యాదవ్, మాజీ మున్సిపల్ చైర్మన్ దేవేందర్, సిరందాసు కృష్ణయ్య , చందంపేట ఎంపిపి పార్వతి, ఎనిమిదో వార్డు కౌన్సిలర్ నేతాల భాగ్యలక్ష్మి శ్రీనివాస్ యాదవ్ ,17వ వార్డ్ కౌన్సిలర్ చిత్రం శ్రీవాణి ప్రదీప్ ,ముక్క మాల వెంకటయ్య, తిప్పర్తి రుక్మారెడ్డి, కోర్ర రామ్ సింగ్, బత్తుల అమర్ ,వైయస్ కరుణాకర్, కొండ్ర సుర్జిత్ యాదవ్, పాండు నాయక్, నేనావత్ కుమార్, గెలువయ్య, రమాశంకర్ ,ఎంపిటిసి గౌతమి, సఫియా, అశోక్ , చెవ్వ వెంకటయ్య ఆర్టీసీ డిపో మేనేజర్ రాజీవ్ ప్రేమ్ కుమార్ సిఐ ధీరావత్ భారతి భాయ్, ఎం ఎఫ్ సునీత ఏ డి సి అంజయ్య సంక్షేమ సంఘం కె రామకోటి ,పాండురంగ చారి, ఆర్ఎస్ రావు ,ఎన్ వి నారాయణ, కే వెంకటేశ్వర్లు, ఆంజనేయులు ,తదితరులు పాల్గొన్నారు.

# లార్డ్స్ బడంగ్పేట్‌లో " క్రీడో"పై అవగాహన సదస్సు












బాలాపూర్, వార్త మిర్రర్ : బడంగ్ పేట్ లో లార్డ్స్ పాఠశాలలో ప్రీ ప్రైమరీ విద్యార్థులు చదివే " క్రీడో" కార్యక్రమంపై అవగాహన సదస్సు నిర్వహించారు. లార్డ్స్ చైర్మన్ సిద్ధాల బీరప్ప మాట్లాడుతూ " పెరుగుతున్న విద్యా ప్రమాణాలను దృష్టిలో పెట్టుకొని, వాటికి అనుగుణంగా విద్యాబోధన చేస్తూ విద్యార్థులలో నైపుణ్యాభివృద్ధి చేయడమే కాకుండా, వారిని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడం కోసం లార్డ్స్ పాఠశాల ఎప్పుడు ముందు వరుసలో ఉంటుందని అన్నారు. వైస్ చైర్మన్ బెర్లు శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రిప్రైమరీ విద్యార్థులు ఇప్పటినుండే ప్రయోగశాలలో విద్య నేర్చుకుంటే, భవిష్యత్తులో మంచి ప్రావీణ్యం గల పౌరులుగా తయారవుతారని అన్నారు. ఈ కార్యక్రమంలో డీన్ సతీష్ కుమార్, ప్రిన్సిపాల్లు రామిడి సంతోష్,బానూరి శ్రీనివాస్ రెడ్డి, ఇంఛార్జి రేఖా సాగర్, క్రీడో ప్రతినిధులు, విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## మహాలక్ష్మి పథకం మహిళా సాధికారతకు తోడ్పాటు

ఆలేరు వార్త మిర్రర్ డిసెంబర్ 9:ఆలేరు మండలంలోని ఎస్సీ కాలనీ 10వ వార్డులో, సోనియాగాంధీ 78 వ జన్మదినం సందర్భంగా కేక్ కట్ చేసి మిఠాయిలు పంచి తమ అభిమానాన్ని చాటుకున్నారు. మరియు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి 6 గ్యారంటీలలో భాగంగా మహాలక్ష్మి పథకం మహిళలకు ఆర్టీసీ బస్సులలో మహిళలకు ఉచిత బస్సు సౌకర్యంతో మహిళల సాధికారతకు తోడ్పడుతుందని, ముఖ్యంగా పేద మహిళలకు, విద్యార్థినులకు ఆర్టీసీ బస్సులలో ఉచిత ప్రయాణంతో ఎంతో మేలు జరుగుతుందని, ఈ మహాలక్ష్మి పథకం ద్వారా మహిళలకు ప్రాధాన్యత ఇవ్వడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ కార్యకర్తలు గుండె అన్నపూర్ణ, సుక్క సుజాత, సంగి మౌన, సుక్క లక్ష్మి, సుక్క రేణుక, సుక్క శ్రీలేఖ, సుక్క లక్ష్మి, కోనపురం ఎల్లమ్మ, ఎర్ర నాగరాణి పాల్గొన్నారు.



## ఘనంగా తెలంగాణ ప్రదాత తల్లి సోనియా గాంధీ జన్మదిన వేడుకలు

## పినపాక మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గొడిశాల రామనాథం ఆధ్వర్యంలో ఘనంగా సంబురాలు

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, డిసెంబర్ 09(వార్త మిర్రర్): పినపాక మండలంలోని ఏడూళ్ల బయ్యారం క్రాస్ రోడ్లో గల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఏఐసీసీ మాజీ అధ్యక్షురాలు తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియా గాంధీ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా మండల అధ్యక్షులు గొడిశాల రామనాథం కేక్ కట్ చేసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ,తెలంగాణ ప్రజల ఆకాంక్షను నెరవేర్చడానికి ఆత్మబలిదానాలను ఆపేందుకు ఆంధ్రలో కాంగ్రెస్ పార్టీకి నష్టం కలుగుతుందని తెలిసి కూడా తెలంగాణ రాష్ట్రాన్ని ఇచ్చిన దేవత తెలంగాణ తల్లి సోనియా గాంధీకి తెలంగాణ ప్రజలు గెలిపించారని తెలిపారు. ప్రధానమంత్రి పదవి చేపట్టేందుకు సోనియా గాంధీకి అవకాశం వచ్చిన దేశ శ్రేయస్సును దృష్టిలో పెట్టుకుని తృణప్రాయంగా భావించారని చెప్పారు. తెలంగాణ ఇచ్చిన తల్లి సోనియా గాంధీ సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండి ఇటువంటి జన్మదిన వేడుకలు మరెన్నో జరుపుకోవాలని కోరుకుంటున్నామని అన్నారు. అదేవిధంగా ఈరోజు సోనియా గాంధీ పుట్టినరోజు సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ప్రకటించినటువంటి ఆరు గ్యారెంటీలలో మహాలక్ష్మి పథకంలో భాగంగా మహిళలందరికి ఉచిత ప్రయాణం, అలాగే చేయూత పథకంలో భాగంగా 10 లక్షలు రాజీవ్ ఆరోగ్యశ్రీ బీమా పథకాలను అమలు చేస్తున్నామని తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రజా ప్రభుత్వం ఏర్పడిందని ఇచ్చిన ప్రతి ఒక్క హామీ నెరవేరుస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలోమండల నాయకులు, మహిళలు, కార్యకర్తలు, యువకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.




## యూ-ట్యూబ్'లో కంటెంట్ క్రియేటర్ల నియంత్రణకు ఇలా చేయొచ్చు..

కంటెంట్ క్రియేటర్ల కోసం ప్రముఖ సోషల్ మీడియా వీడియో స్ట్రీమింగ్ ప్లాట్‌ఫామ్ యూ-ట్యూబ్ కొత్త ఫీచర్ అందుబాటులోకి తెచ్చింది. 'పాజ్' అనే పేరుతో తెచ్చిన ఈ ఫీచర్ సాయంతో పాత కామెంట్లు అలాగే కొనసాగిస్తూ, కొత్త కామెంట్లు నిలువరించవచ్చు. కంటెంట్ క్రియేటర్లకు తమ కామెంట్ సెక్షన్‌లో మరింత్ర నియంత్రణ కల్పించడమే ఈ ఫీచర్ లక్ష్యం. ఇప్పటి వరకూ యూ-ట్యూబ్'లో వీడియోల కింద చేసే కామెంట్లు కావాలంటే పబ్లిష్ చేసుకోవచ్చు.. లేదా పూర్తిగా డిజేబుల్ చేయవచ్చు. అలా కాకుండా కామెంట్లను మధ్యలో నిలువరించాలంటే పూర్తిగా తొలగించడం ఒక్కటే మార్గం. యూ-ట్యూబ్ తెచ్చిన ఈ ఫీచర్‌తో పాత కామెంట్లు కొనసాగిస్తూ కొత్త కామెంట్లు చేయకుండా నియంత్రించవచ్చునని యూ-ట్యూబ్ తన బ్లాగ్‌లో రాసుకుంది.

## విప్రోలో కీలక ఎగ్జిక్యూటివ్ రాజీనామా.. కారణమిదేనా..?!



దేశీయ ఐటీ దిగ్గజం విప్రో చీఫ్ గ్రోత్ ఆఫీసర్ స్టెఫానీ ట్రౌట్‌మన్ ఈ నెలాఖరులో వైదొలగనున్నారు. ఈ సంగతి శుక్రవారం రెగ్యులేటరీ ఫైలింగ్‌లో వెల్లడించింది. శుక్రవారం ఆమె ఇచ్చిన రాజీనామా లేఖను కూడా విప్రో వెల్లడించింది. మూడేండ్లుగా స్టెఫానీ ట్రాట్ మన్ పనితీరుపై విప్రో సంతృప్తి వ్యక్తం చేసింది. ఆమె తన వ్యక్తిగత, వృత్తి పరమైన లక్ష్యాల సాధన కోసం రాజీనామా చేస్తున్నట్లు వెల్లడించారు. మూడేండ్ల క్రితం యాక్సెంజర్ పీఎల్సీ నుంచి స్టెఫానీ ట్రాట్‌మన్ విప్రోలో చేరారు. విప్రో డెవలప్‌మెంట్ పార్టనర్స్ విభాగానికి సారథ్యం వహించిన స్టెఫానీ ట్రాట్‌మన్.. సంస్థ బ్రాండ్ పట్ల అవగాహన మెరుగు పర్చారు. గ్లోబల్, స్ట్రాటర్జిక్ సర్ప్యూట్ టీమ్ ఏర్పాటు చేయడంతో సంస్థ అమ్మకాల కెపాసిటీ డెవలప్ చేశారు.

# ఆర్బీఐ నిర్ణయం ఇచ్చిన జోష్

## తొలిసారి 21 వేల మార్కును తాకిన నిఫ్టీ



ముంబై: స్టాక్ మార్కెట్లు భారీ లాభాలను మూటగట్టుకున్నాయి. ఏడు రోజుల వరుస ర్యాలీ నుంచి గురువారం విరామం తీసుకున్న దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు నేడు మళ్లీ పుంజుకున్నాయి. కీలక వడ్డీరేట్లను యథాతథంగా కొనసాగిస్తున్నట్లు ఆర్‌బీఐ ప్రకటించడంతో సూచీలు శుక్రవారం సరికొత్త గరిష్ఠాలను తాకాయి. తర్వాత అమ్మకాల సెగతో ఓ దశలో దాదాపు ఫ్లాట్‌గా మారాయి. తిరిగి కొనుగోళ్ల అండతో వెంటనే పుంజుకొని ఇంట్రాడే గరిష్ఠాలను నమోదు చేశాయి. దీంతో వరుసగా ఆరో వారమూ ప్రధాన సూచీల్లో నికరంగా లాభాలు నమోదయ్యాయి. బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ సూచీ సెన్సెక్స్ ఉదయం 69,666.38 దగ్గర లాభాలతో ప్రారంభమైంది. ఇంట్రాడేలో 69,893.80 దగ్గర జీవనకాల గరిష్ఠాన్ని తాకింది. చివరకు 303.91 పాయింట్లు పుంజుకొని 69,825.60 దగ్గర స్థిరపడింది. అదేవిధంగా నేషనల్ స్టాక్ ఎక్స్ఛేంజ్ సూచీ నిఫ్టీ కూడా 20,934.10 దగ్గర ప్రారంభమై రోజులో 21,006.10 వద్ద ఆల్‌టైం గరిష్ఠాన్ని నమోదు చేసింది. చివరకు 68.25 పాయింట్లు లాభపడి 20,969.40 దగ్గర స్థిరపడింది. మార్కెట్లు ముగిసే సమయానికి డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ రూ.83.38 దగ్గర నిలిచింది. సెన్సెక్స్-30 సూచీలో హెచ్‌సీఎల్ టెక్, జేఎస్‌డబ్ల్యూ స్టీల్, ఇన్ఫోసిస్, హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్, విప్రో, యాక్సిస్ బ్యాంక్, ఐసీఐసీఐ బ్యాంక్, టైటాన్, కోటక్ మహీంద్రా బ్యాంక్, అల్ట్రాటెక్ సిమెంట్స్, ఎల్ అండ్ టీ, ఎస్‌బీఐ షేర్లు అత్యధికంగా లాభపడ్డ వాటిలో ఉన్నాయి. ఐటీసీ, ఎం అండ్ ఎం, బజాజ్ ఫైనాన్స్, టాటా మోటార్స్, నెస్లే ఇండియా, ఏషియన్ పెయింట్స్, టాటా స్టీల్, పవర్ గ్రిడ్, మారుతీ, సన్ ఫార్మా, రిలయన్స్ షేర్లు నష్టపోయాయి. కాగా ఆర్‌బీఐ వరుసగా ఐదోసారీ రెపోరేటును 6.5 శాతం దగ్గర యథాతథంగా కొనసాగిస్తున్నట్లు ప్రకటించింది. ఈ ప్రకటన వెలువడిన వెంటనే సూచీలు భారీగా పుంజుకున్నాయి. మరోవైపు ఈ ఆర్థిక సంవత్సరం వృద్ధిరేటు అంచనాలను 6.5 శాతం నుంచి 7 శాతానికి ఆర్‌బీఐ పెంచడం కూడా మార్కెట్లకు సానుకూలంగా మారింది.